# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 376 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శుక్రవారం.23.05.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## గిరిజన జీవితాల్లో సరికొత్త వెలుగులు

**12,600 కోట్లతో ఇందిర సౌర గిరి జల వికాసం పతకం**

**తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క**




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 22**

గిరిజన రైతులకు సాగునందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే నాడు వరి వేస్తే ఉరి అన్నారు. మేము సన్న బియ్యంతో పేదల కడుపులు నింపుతున్నాం అచ్చంపేట నియోజకవర్గంలో బోరుబావి ఉన్న రైతులందరికీ 100 రోజుల్లో విద్యుత్ పంపు సెట్లు.

## అలర్ట్‌గా ఉండండి వడ్లు తడవకుండా చర్యలు చేపట్టండి సీఎం రేవంత్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 22**

ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించండి వర్షాల నేపథ్యంలో అధికారులకు ఆదేశాలు హైదరాబాద్, రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మరో ఐదు రోజులు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు, మార్కెట్లలోని వడ్లు తడవకుండా చర్యలు చేపట్టాలని.. కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. "హైదరాబాద్‌లో రోడ్లపై వరద నిలవకుండా చూడాలి. ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలి. జీహెచ్‌ఎంసీ, పోలీస్, హైడ్రా, ట్రాఫిక్, విద్యుత్ విభాగాలు సమన్వయంతో పని చేయాలి' అని సూచనలిచ్చారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎస్‌ను ఆదేశించారు.






## ఈడీ పై సుప్రీంకోర్టు సీరియస్




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 22**

ఈడీ రాజ్యాంగ విలువలను ఉల్లంఘిస్తుందంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు ఈడీ అధికారులు పరిధి దాటి వ్యవహరిస్తున్నారని మండిపడ్డ జస్టిస్ గవాయి ప్రభుత్వ మార్కెటింగ్ కార్పొరేషన్ సంస్థపై ఈడీ చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించిన తమిళనాడు ప్రభుత్వం తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిపి, ఒక ప్రభుత్వ సంస్థను దోషిగా ఎలా చిత్రీకరిస్తారంటూ ఈడీని నిలదీసిన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయి.

## సీఎం జిల్లాల సమీక్షలు ఎన్నికల కోసమేనా!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 22**

రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్టుగా కనిపిస్తోంది. ఇందులో భాగంగానే సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నారని, నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలతో మాట్లాడుతున్నారని తెలుస్తోంది. ఈ క్రమంలోనే సర్పంచులకు ప్రభుత్వం బకాయి పడి ఉన్న బిల్లులను రిలీజ్ చేసిందని సమాచారం. నిన్న ఒక్క రోజే 153 కోట్ల రూపాయలు పెండింగ్ బిల్లులను ప్రభుత్వం విడుదల చేసింది.

## దివంగత నేత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్రమంత్రి సీతక్క.

**హైదరాబాదు నివాస్ న్యూస్ మే 22**

అధికారిక నివాసమైన ప్రజాభవన్లో మంత్రి సీతక్క దివంగత నేత మాజీ ప్రధాని 34వ వర్ధంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, "ఐరన్ లేడీ" ఇందిరా గాంధీ తనయుడు రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో దేశంలో పేదరికాన్ని నిర్మూలించి, సమసమాజ స్థాపనకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. రాజీవ్ గాంధీ దూరదృష్టితో కూడిన నాయకత్వాన్ని, పేదల సంక్షేమం పట్ల ఆయనకున్న నిబద్ధతను ఆమె ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. వెనకబడిన, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన నిరంతరం ఆలోచించారని ఆమె గుర్తు చేశారు. రాజీవ్ గాంధీ హయాంలోనే దేశంలో సాంకేతిక విప్లవం ప్రారంభమైందని, కంప్యూటర్ల వినియోగానికి ఆయన ఊతమిచ్చారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగానే రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని మంత్రి సీతక్క ఈ సందర్భంగా గుర్తుచేశారు.



ముఖ్యంగా 'యంగ్ ఇండియా స్కిల్ డెవలప్‌మెంట్' వంటి కార్యక్రమాలను అభివృద్ధి చేస్తూ యువత భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని ఆమె అన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని సీతక్క పునరుద్ఘాటించారు. ఈ కార్య క్రమంలో ఆలేరు ఎమ్మెల్లే బీర్ల ఐలయ్య యాదవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్, ముథోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణకుమార్ గౌడ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు, సీతక్క అభిమానులు పాల్గొన్నారు

## నా నరాల్లో రక్తం కాదు సిందూరం మరుగుతోంది ప్రధాని మోదీ

### 22 నిమిషాల్లోనే ఉగ్రవాదుల పనిపట్టామని వెల్లడి

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 22**

పాకిస్థాన్‌ను మోకాళ్లపై నిలబెట్టామన్న ప్రధాని సిందూరం తూటాగా మారితే ఏమవుతుందో చూపించామని వెల్లడి రాజస్థాన్‌లోని బికనీర్ లో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు పహల్గామ్‌లో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడించారు. రాజస్థాన్‌లోని బికనీర్‌లో గురువారం జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ.. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను కేవలం 22 నిమిషాల్లోనే ధ్వంసం చేశామని తెలిపారు. "ఏప్రిల్ 22 నాటి దాడికి ప్రతిస్పందనగా మే 7న చేపట్టిన ఆపరేషన్‌లో ఉగ్రవాదులకు చెందిన 9 అతిపెద్ద స్థావరాలను 22 నిమిషాల్లో ధ్వంసం చేశాం. సిందూరం తుపాకీ మందుగా మారితే ఏం జరుగుతుందో శత్రువులకు చూపించాం" అని ప్రధాని మోదీ చెప్పారు. పహల్గామ్




ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారని, ఈ ప్రతీకార చర్యలో జైషే మహమ్మద్, లష్కరే తోయిబా, హిజ్బుల్ ముజాహిదీన్ వంటి ఉగ్రవాద సంస్థలకు చెందిన సుమారు 100 మంది ఉగ్రవాదులు హతమైనట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయని ఆయన పేర్కొన్నారు.

## తెలంగాణలో మూడు రైల్వే స్టేషన్ ను ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ!

**వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ మే 22**

తెలంగాణలో మూడు రైల్వే స్టేషన్లను వర్చువల్ గా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,ఈరోజు ఉదయం ప్రారంభించారు. అమృత్ భారత్ స్కీములో భాగంగా అభివృద్ధి పరిచిన వరంగల్, కరీంనగర్, బేగంపేట్, రైల్వే స్టేషన్ ను గురువారం పునర్: ప్రారంభించారు. దేశవ్యాప్తంగా రీ డెవలప్ చేసిన 103 అమృత్ భారత్,రైల్వే స్టేషన్లను జాతికి అంకితం చేశారు. రాజస్థాన్ లో ఏర్పాటు చేసిన రైల్వే స్టేషన్ డెవలప్మెంట్ కార్యక్రమానికి హాజరైన ప్రధాని దేశవ్యా ప్తంగా అన్ని స్టేషన్లను ఒకేసారి వర్చువల్ గా ప్రారంభించారు. వరంగల్ రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం 25..41 కోట్ల నిధులతో అమృత భారత్ పథకం కింద వరంగల్ రైల్వే స్టేషన్ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అంతర్జా తీయ ప్రమాణాలకు దీటు గా వరంగల్ రైల్వే స్టేషన్ రూపుదిద్దారు. కాకతీయుల కలలు. స్టేషన్లో ప్రయాణికు లను ఆకట్టుకున్నాయి. ప్రారంభోత్సవ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా కేంద్ర ఉక్కు గనుల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీని వాస్ వర్మ, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి



శ్రీనివాస్ రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఇతర రాజేందర్, మహబూబ్ నగర్ ఎంపీ గళ్ళ అరుణ, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజు, తోపాటు... శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, రైల్వే అసిస్టెంట్ జనరల్ మేనేజర్ నీరజ్ అగర్వాల్ , ఏసీ ఎమ్ శ్రీరామ్ మూర్తి, మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## శక్తిని సందర్శించిన సుందరీమణులు

**ఇది బజార్ కాదు శక్తి కేంద్రం అన్న సుందరీమణులు**

**తెలంగాణ మహిళల శక్తినీ నింపుకొని సాధికారత ,**

**సామాజిక మార్పు సందేశాన్ని ప్రపంచ దేశాల్లో ప్రచారం చేయాలని**

**మిస్ వరల్డ్ పోటీదారులను కోరిన మంత్రి సీతక్క**

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 22**

తెలంగాణలో ఓ ప్రత్యేకమైన ఉదయం. హైదరాబాద్ నగరంలోని మాదాపూర్ వద్ద గల శిల్పారామం లోని ఇందిరా మహిళా శక్తి బజార్ లో గురువారం ఉదయం నుంచి సందడి. ఆ రోజు ప్రత్యేకం, ఎందుకంటే ప్రపంచ అందాల రాణులు , మిస్ వరల్డ్ పోటీదారులు భారతదేశంలోని ఓ సామాన్య బజార్‌ను సందర్శించేందుకు వచ్చారు. కానీ ఇది సాధారణ బజార్ కాదు. ఇది మహిళా శక్తికి, ఆత్మవిశ్వాసానికి, ఆర్థిక సాధికారతకు చిహ్నం. బజార్‌లో అడుగుపెట్టిన మిస్ వరల్డ్ పోటీదారుల ముఖాల్లో ఆశ్చర్యం, ఆనందం. ఒక్కో స్టాల్ చుట్టూ తిరుగుతూ వారు చూసినది ఉత్పత్తులు మాత్రమే కాదు, ఒక్కో మహిళ కథ. మహిళ మణుల కలలు, కష్టాలు, విజయాలు. ఈ సందర్భంగా, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క



పోటీదారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆమె ప్రసంగం గుండెను తాకేలా ఉంది. "ఇది కేవలం బజార్ కాదు..ఇది శక్తి కేంద్రం, మార్పునకు చిహ్నం. రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కోటి మంది (మిగతా 3 లో)

## బిజ్వార్ లో ఘనంగా అంజన్న స్వామి జయంతి ఉత్సవాలు...



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా ఉట్కూరు.మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో శ్రీ వ్యాసరాల మహర్షిచే ప్రతిష్టించిన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో గురువారం తిరుమల తిరుపతి దేవస్థానం,హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు.అనంతరం ఆలయ పూజారి నరసింహ చారి జోషిచే స్వామివారికి జలాభిషేకం,తమలపాకుల సేవ,పుష్పాలంకరణ, పంచామృతాభిషేకం,నైవేద్యం,మహా మంగళహారతి చేసి తీర్థ ప్రసాద వితరణ చేశారు. అనంతరం నరసింహ చారి జోషిచే టిటిడి ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ చాలీసా,పారాయణం గురించి వివరించారు.శివ అనుగ్రహ%శీ% వాయు దేవుని భాగస్వామ్యం,అంజనాదేవి తపస్సు,పాయస ప్రసాదం,జనన మరణాలు ఘట్టం,బాల్యం,సూర్యోదయ ఘటన గురించి భక్తులకు వివరించారు.హనుమంతుడు పుట్టుకతోనే మహాబలశాలి అని అంజన్న స్వామికి ముఖ్య నామాలు ఆంజనేయ,వాయుపుత్ర, మారుతి,మహావీరు, హనుమంతుడు అనే పేర్లు ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు ఆంజనేయులు గౌడ్,మహేష్ గౌడ్,రాజప్ప,పోలీస్ హన్మిరెడ్డి,భూపాల్ రెడ్డి,రాజా గౌడ్,తులసీదాస్,శ్రీనివాస్ రెడ్డి, కుసుమకుమారి లు టిటిడి హనుమజ్జయంతి ఉత్సవాలను బిజ్వార్ గ్రామంలో జరుపుకోవడానికి అవకాశం కల్పించిన తితిదే కార్యక్రమ ఉమ్మడి జిల్లా అధికారి డాక్టర్ ఉత్తర పల్లి రామాచారికి,మరియు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు జిల్లా పూర్తి సమయ కార్యకర్త దొరోళ్ళ కృష్ణయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నిర్మించడానికి స్థలం కేటాయించాలని అంతాయిపల్లి లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గౌతమ్ వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు...



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మే, 22నివాస్ న్యూస్ ప్రతినిధి :-.

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నిర్మించడానికి స్థలం కేటాయించాలని ఈరోజు అంతాయిపల్లి లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గౌతమ్ వినతి పత్రం అందజేసిన,టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి ,కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్ ,కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి , మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ ,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రిజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి తదితరులు.

## కార్పొరేటర్ లావుడియా అనుష రవి నాయక్ కు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టు రాజు నాయక్ బృందం



హనుమకొండ జిల్లా మే, 22నివాస్ న్యూస్ ప్రతినిధి:-

గుండ్ల సింగారం బాలాజీ బంజారా కాలనీలో ఈరోజు పెళ్లిరోజు జరుపుకుంటున్న రెండవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా అనూష రవి నాయక్ పుణ్య నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దేవుని ఆశీస్సులు మీ కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని మీ ముద్దుల కూతురు బిందు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టు లావుడియా పల్లవి రాజు నాయక్ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బానోతు వెంకన్న నాయక్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీఎన్ నాయక్ జాటోత్ కిషన్ నాయక్ భూక్య సునీత మోహన్ నాయక్ బిల్డర్ భూక్య రాధా రాజు నాయక్ బోడ బాలమణి రాజేందర్ అజ్మీర వెంకటేష్ కరంతోట్ తిరుపతి నాయక్ లకావత్ సుమన్ నాయక్ రజిత కిరణ్ గీత కిరణ్ బిక్షపతి నాయక్ ప్రమోద్ నాయక్ అరుణ నగేష్ వెన్నెల సురేష్ లక్ష్మీబాయి షీలా తిరుపతి నాయక్ భూక్య శ్రవణ్ కుమార్ జర్నలిస్ట్ లోకేష్ తిరుపతి రమేష్ నాయక్ అజ్మీర వెంకట్ భాస్కర్ రాంకుమార్ మౌనిక మురళి మానస రవి వనిత రవినాథ్ సుజాత గులాబ్ సింగ్ నీల రామచందర్ చుక్కి చౌక్లా నాయక్ రమా ఈశ్వర్ సింగ్ రమేష్ నాయక్ కిషన్ లాలు శ్రీను నీలా మంజి మోహన్ హనుమంతు శ్రీను నాయక్ సుమన్ నాయక్ శ్రీను ఈశ్వర్ బిక్షపతి మొదలైన వారు కార్పొరేటర్ అనూష రవి నాయక్ కు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలుపుతూ కార్పొరేటర్ కుమార్తె బిందు కు జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ: పాల్వంచ పట్టణంలోని అల్లూరి సెంటర్ నందుగల పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పంచ ముఖ ఆంజనేయ స్వామి వారికి ఉదయం ఆరు గంటలకు పంచామృత అభిషేకం, అలంకరణ, సహస్ర నాగవలి దళార్చన, మన్యసూక్త పారాయణం జరిగింది.తొమ్మిది రకాల పండ్లు,తొమ్మిది రకాల ప్రసాదముల తో హనుమంతునికి నైవేద్యం ఇవ్వడం జరిగింది.అనంతరం సుమారుగా 2000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం ఘనం గా జరిగింది. అనంతరం ఆలయ అర్చకులు గొడవర్తి రంగనాథ ఆచార్యులు మాట్లాడుతూ రామాయణ సారధి అయిన హనుమంతుడు జన్మించిన వైశాఖ బహుళ దశమినాడు ఆంజనేయు ని ఆరాధన చేయడం ద్వారా ఆ స్వామి అనుగ్రహ కారణంగా చక్కని బుద్ధి, బలము, యశస్సు,ధైర్యము, నిర్ణయము, ఆరోగ్యం, కీర్తి మానవులకు లభిస్తాయని తెలియజేశారు.ఈ కార్యక్రమం గొడవర్తి రంగనాధాచార్యులు, రవి కుమారాచార్యులు ఆధ్వర్యంలో జరిగింది.

## సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కలిగి ఉండాలి:సైబర్ క్రైమ్ సి.ఐ జితేందర్



నివాస్ న్యూస్ కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరంలోని భారత్ పబ్లిక్ స్కూల్ నందు జరుగుతున్న ఆంగ్ల ఉపాధ్యాయుల ట్రైనింగ్ సెంటర్ లో సైబర్ నేరాల పై సైబర్ క్రైమ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జితేందర్ అవగాహన కల్పించారు. తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్ కు గాని ఈ మెయిల్స్ కి రెస్పాండ్ అవకూడదు.బ్యాంకు నుండి ఫోన్ చేస్తున్నామని చెప్పి క్రెడిట్ కార్డు నెంబరు మరియు సి వి వి అడుగుతూ మోసం చేస్తారని, ఐ టి డిపార్టుమెంటు నుండి ఫోన్ చేస్తున్నామని డిజిటల్ అరెస్ట్ అని భయపెట్టి మన దగ్గర అకౌంట్లో ఉన్న డబ్బు కొల్లగొడుతున్నారని అటువంటి వారి ఉచ్చులో పడకూడదని,ఏమైనా అనుమానాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు కాల్ చేయవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ యన్.సతీష్ కుమార్,రిసోర్స్ పర్సన్లు సైదులు, మీరా హుస్సేన్, హరి మరియు ఆంగ్ల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొండగట్టుకు పోటెత్తిన భక్తులు ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



జగిత్యాల జిల్లా నివాస్ న్యూస్ మే 22

జగిత్యాల,హనుమాన్ జయంతి సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు కు భక్తులు భారీగా తరలివచ్చారు. అంజన్నను దర్శించుకునేందుకు వర్షంలోనూ కాలినడకన భక్తులు చేరుకున్నారు. ఆంజనేయస్వామి మాలధారులు దీక్షా విరమణ చేస్తున్నారు. స్వామి వారిని దర్శించుకునేందుకు క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. తెల్లవారుజామున కొండగట్టులో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ పరిశీలించారు. క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. క్యూలైన్లను కలెక్టర్ పరిశీలించారు. శ్రీరామ నామస్మరణతో మార్మోగుతున్న అంజన్న క్షేత్రం కొండగట్టు ఆంజనేయ ఆలయం కాషాయమైంది. జై శ్రీరాం, జై హనుమాన్ నామస్మరణతో మార్మోగుతోంది. హనుమాన్ పెద్ద జయంతి సందర్భంగా భక్తులు, మాలధారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అర్ధరాత్రి నుంచే స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూలైన్లలో వేచి ఉన్నారు.

## అట్టహాసంగా పసుపులేటి హావిస బ్రాహ్మణి 10వ జన్మదిన వేడుకలు





ఉమ్మడి కడప జిల్లా మే, 22నివాస్ న్యూస్ ప్రతినిధి:- కడప పట్టణం శ్రీ విజయ సేవ సమితి గురువారం నాడు హావిస బ్రాహ్మణి జన్మదిన వేడుకలు తన తండ్రి పసుపులేటి పవన్ కుమార్ అభిమానులు అక్కడ వున్నా నిరాశ్రయులకి అందరికి కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టినారు శ్రీ విజయ సేవ సమితి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ హావిస బ్రాహ్మణి తన తండ్రి పసుపులేటి పవన్ కుమార్ ఏదరికో పేద ప్రజలకి ఇంటి పెద్దా కొడుకుగా వారికీ అన్ని విధాలుగా సహాయాలు చేస్తూ గత 44 సంవత్సరాలు నుండి పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్టు ని స్థాపించి కడప జిల్లా ప్రజల ఆరాధ్య దేవుడిగా పూజిస్తారు ఎవ్వరికి ఏ సహాయం అవసరం వచ్చినా ఈ ఇంటి తలుపు తట్టితే అంత మంచి జరుగుతుంది అని నమ్ముతారు అంతే కాదు ఇతను చేసే పుణ్య కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు అక్కడ ప్రజలు చరిత్రలు చరిత్రలుగా చెప్పుకుంటారు ఇలా ఎంతో మందికి చేసిన కార్యక్రమాలు గురించి చెప్పుకుంటున్నారు చెప్పుకోవడం కూడా చరిత్ర మిమల్ని ఎవరితో పోల్చలేం ఒక్క పోలికతో సరి పెట్టలేను చెద పురుగులతో నిండిన ఈ స్వార్ధపు సమాజం లో నిస్వార్ధంగా ఉన్నా నువ్వు నిలువెత్తు నిదర్శనం మాకు తొడబుట్టిన వాళ్లనే కనీసం పలకరించని ఈ మనుషుల మధ్యలో ఆప్యాయతతో ప్రేమగా మెదిలే మీరంటే ఇష్టం ఉండని వారు ఉంటారా అని నేననుకోవటం లేదు మీ సమాజంలో జరుగుతున్న ఎన్నో మంచి చెడు విషయాలను ప్రపంచానికి చాటి చెప్పి ఎంతో మందికి అనేక విధాలుగా సహాయ పడుతున్నారు హావిస బ్రాహ్మణి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషం గా ఉండాలని ఇలాంటి పుట్టినరోజులు మరి ఎన్నో జరుపుకోవాలని ఆ భగవంతుణ్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము నాన్న గారి లాగానే హావిస బ్రాహ్మణి కూడా ప్రజలకి సేవ చేయాలనీ మేము ఆ దేవా దేవుడిని కోరుకుంటున్నాము ఈ కార్యక్రమం లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పసుపులేటి శ్రీనివాసులు షేక్ అలీ శామీర్ బాషా బి సురేంద్ర చిన్న వీరయ్య రియాజ్ శ్రీనివాసులు సమీర్ శ్రీనివాసులు రెడ్డి పసుపులేటి నరేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌లో కేసీఆర్, హరీశ్ కీలక మంతనాలు! ఎర్రవల్లిలో కేసీఆర్‌తో భేటీ అయిన మాజీ మంత్రి హరీశ్ రావు




హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 22

కాళేశ్వరం కమిషన్ నోటీసుల నేపథ్యంలో భేటీకి ప్రాధాన్యత 15 రోజుల్లో విచారణకు రావాలని కమిషన్ ఆదేశం బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాజీ మంత్రి హరీశ్ రావు సమావేశమయ్యారు. హరీశ్ రావు ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసానికి వెళ్లి ఆయనతో భేటీ అయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నుంచి నోటీసులు అందిన నేపథ్యంలో వీరిద్దరి మధ్య జరిగిన ఈ సమావేశానికి రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు అంశాలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇటీవల కేసీఆర్‌కు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీశ్ రావు, ప్రస్తుతం బీజేపీ ఎంపీగా ఉన్న అప్పటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్‌కు కూడా కమిషన్ నోటీసులు పంపింది. నోటీసులు అందుకున్న 15 రోజుల్లోగా కమిషన్ ఎదుట హాజరై వివరణ ఇవ్వాలని అందులో స్పష్టం చేశారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నాణ్యత, నిర్మాణంలో లోపాలు తదితర అంశాలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ లోతుగా విచారణ జరుపుతోంది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం జరిగింది. ఆ ప్రభుత్వంలో హరీశ్ రావు నీటిపారుదల శాఖ మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తించగా, ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా వ్యవహరించారు. ఈ క్రమంలోనే వీరికి కమిషన్ నోటీసులు జారీ చేసింది.

## వేసవి కాలపు శిక్షణ శిబిరం నందు ఘనంగా హనుమ జయంతి



నివాస్ న్యూస్ కొత్తగూడెం

హనుమ జయంతి సందర్భంగా అలాగే పట్టణ సామాజిక సేవా కార్యకర్త,స్కౌట్ మాస్టర్, విజయలక్ష్మి జన్మదినం ప్రగతి మైదానం దగ్గరలో ఉన్న వేసవి వేసవి కాలపు శిక్షణ శిబిరం నందు ఘనంగా జరిగినది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎం.వి.కె.వి.శర్మ పాల్గొని ఆశీర్వాద వచనాలు పలికి అందరినీ ఆశీర్వదించి, ఆంజనేయ స్వామి యొక్క విశిష్టతను తెలియజేసినారు. విజయలక్ష్మి ఉపాధ్యాయురాలు తన జన్మదిన సందర్భంగా అందరికీ చేతి రుమాలు, మిఠాయిలు పంచినారు. ఈ కార్యక్రమంలో వేసవి కాలపు శిక్షణా తరగతుల నిర్వాహకులు మరియు పట్టణ ప్రముఖ యోగ గురువులు, సామాజిక కార్యకర్త గుమలాపురం సత్యనారాయణ,సింగరేణి ప్రధాన ఆస్పత్రి ఇ.ఎన్.టి. డాక్టర్,సింగరేణి రిటైర్డ్ యూనియన్ నాయకులు డి.వెంకటేశ్వర్లు,వేసవికాలపు శిక్షణా తరగతుల ఉపాధ్యాయిని మాధురి,యోగ ఉపాధ్యాయురాలు కుమారి లాస్య,నాట్యాచార్యులు శ్రీమతి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లిళ్ల పేరిట ఒంటరి వృద్ధులపై వలపు లేడీల వల



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 22

ఒంటరి మహిళను, వయసుతో సంబంధం లేదు, తనను బాగా చూసుకుంటే చాలు అని వల భార్య లేని డబ్బులున్న ఒంటరి వృద్ధులే టార్గెట్.. దాదాపు 100 మందికి పైగా బాధితులు ఆంధ్రప్రదేశ్ – తిరువూరుకు చెందిన తాయారమ్మ అలియాస్ సరస్వతి.. ఖమ్మం – కొత్తగూడెం వాసి స్వాతి, హైదరాబాద్‌లో ఉంటూ పెళ్లిళ్ల బిజినెస్ ఇద్దరిలో ఒకరి ఫోటో పెట్టి భర్త లేదు, బాగా చూసుకుంటే చాలు అని మ్యారేజ్ బ్యూరోలో ప్రకటన ఇచ్చి ట్రాప్ నమ్మించి హైదరాబాద్‌కు రప్పించి బంగారం, చీరలు కొని, అవసరాలకు డబ్బులు, మండపం బోజనాలు అంటూ మరిన్ని డబ్బులు తీసుకొని మొహం చాటేసిన కిలేడీలు పెళ్లి గురించి ప్రస్తావన ఎత్తితే వేధింపులు చేస్తున్నారంటూ కేసులు పెడతామని బెదిరింపులు సరస్వతి భర్త ఏపీ ప్రభుత్వ ఉన్నతాధికారి హోదాలో ఉండి సస్పెండ్ అవ్వగా.. స్వాతికి భర్త, ఇద్దరు పిల్లలు.

## అంతర్జాతీయ సైబర్ నేరగాళ్ల ముఠా అరెస్టు

అనకాపల్లి :నివాస్ న్యూస్ ప్రతినిధి అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో భారీ స్థాయిలో జరుగుతున్న అంతర్జాతీయ సైబర్ క్రైం కార్యకలాపాలను పోలీసులు ఛేదించారు. అమెరికా పౌరులను లక్ష్యంగా చేసుకుని టెక్నాలజీ సాయంతో వంచనలకు పాల్పడుతూ భారీగా డబ్బు దోచుకున్నట్లు గుర్తించారు. ఈ కేసుకు సంబంధించి 33 మందిని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు ఎస్పి తుహిన్ సిన్హా తెలిపారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కేసు వివరాలను వెల్లడించారు. అచ్యుతాపురంలోని మూడు ముఖ్య కేంద్రాల్లో ఒకేసారి ఆకస్మిక దాడులు నిర్వహించి పెద్ద సంఖ్యలో కంప్యూటర్లు, నెట్‌వర్క్ పరికరాలు, డిజిటల్ సదుపాయాలు, రూ.3.లక్షల నగదు, పలు వాహనాలు, ఫర్నీచర్ స్వాధీనం చేసుకున్నారు. సైబర్ ముఠా విభజిత బాధ్యతలతో కూడిన వ్యవస్థగా ఉంది. డైలర్లు, వివో, ఐపిఎల్ కాల్స్ ద్వారా అమెరికా పౌరులను సంప్రదించి అమెజాన్ కస్టమర్ కేర్ నుంచి తాము మాట్లాడుతున్నట్టు చెప్పి మోసాలకు పాల్పడుతున్నారు. అమెరికా బ్యాంకులు లేదా ఎఫ్‌టిసి అధికారులుగా నటించి వ్యక్తిగత, ఆర్థిక సమాచారం పొందడం, బాధితులతో గిఫ్ట్ కార్డులు కొనుగోలు చేయించి, వాటి కోడ్‌లు చెప్పించడం తదితర చర్యలకు పాల్పడుతున్నారు.

# పెరుగుతున్న కోవిడ్ కేసులుమాస్కులు తప్పనిసరి?

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 22**

కేరళ రాష్ట్రంలో కరోనా కొత్త వేరియంట్ కేసులు పెరుగు తున్నందున రోగలక్షణ వ్యక్తులు మాస్కులు ధరించాలని రాష్ట్ర ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ సూచిం చారు. కేరళలో కరోనా కొత్త వేరియంట్ కేసులు పెరుగు తున్నందున రోగలక్షణ వ్యక్తులు మాస్కులు ధరించాలని మంత్రి వీణా జార్జ్ సూచించారు. ప్రస్తుతం ఆగ్నేయాసియాలో వ్యాపిస్తున్న ఓమిక్రాన్ ఉప-వేరియంట్లు జె ఎన్. 1, ఎల్ ఎఫ్. 7, మరియు ఎన్.బి 1.8 స్వల్ప అనారోగ్యానికి కారణమవుతాయని జార్జ్ గుర్తించారు. మే నెలలో ఇప్పటివరకు కేరళలో 182 కొత్త కోవిడ్-19 కేసులు నమోదయ్యాయి. రాష్ట్ర ఆరోగ్య అధికారులు మాస్కుల వాడకం తప్పనిసరి చేశారు. వైరస్ పట్ల జాగ్రత్త వహిం చాలని పేర్కొన్నారు. బుధవారం తిరువనంత పురంలో జరిగిన రాష్ట్ర రాపిడ్ రెస్పాన్స్ టీం సమావేశానికి అధ్యక్షత వహించిన ఆరోగ్య మంత్రి వీణా జార్జ్, ఆగ్నేయాసియా లో ఇన్ఫెక్షన్లు మరింత పెరిగే అవకాశం ఉందని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉ ండాలి. ఇతర దేశాలలో కేసులు పెరుగుతున్నాయి, మనం సిద్ధంగా ఉండాలి" అని జార్జ్ అన్నారు. కొట్టాయం, ఎర్నాకుళం, తిరువనంతపురంలలో కేసుల సంఖ్య ఎక్కువగా ఉంది. మంత్రి ప్రకారం, కొట్టాయంలో అత్యధికంగా 57 ఇన్ఫెక్షన్లు నమోదయ్యా యి, తరువాత ఎర్నాకుళం (34) తిరువనంత పురం (30) ఉన్నాయి. ఈ వారం ప్రారంభంలో మే నెలలో కేరళ మొత్తం కోవిడ్ కేసుల సంఖ్య 250 దాటింది. హాంకాంగ్, సింగపూర్, థాయిలాండ్ లలో నమోదైన కేసుల సంఖ్యతో ఇది సమానంగా ఉంది. ప్రస్తుతం ఆగ్నేయాసియాలో వ్యాపిస్తున్న ఓమిక్రాన్ ఉప-వేరియంట్‌లు జే ఎన్. 1, ఎల్ ఎఫ్. 7, మరియు ఎన్.బి 1.8 ఎక్కువగా వ్యాప్తి చెందుతాయని, అయితే స్వల్ప అనారోగ్యానికి కారణమవుతాయని జార్జ్ గుర్తించారు.




## మొదటి పేజీ తరువాయి

# శక్తిని సందర్శించిన సుందరీమణులు

మహిళలను కోటీశ్వరులు చేసే దిశగా పనిచేస్తోంది. మహిళలకు ఆర్థిక స్వేచ్ఛే నిజమైన స్వాతంత్ర్యం. ఇందిరా మహిళా శక్తి బజార్ ఆ స్వాతంత్ర్యాన్ని బలపరుస్తోంది" అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. పురాతన నాగరికతల కాలంలో మాతృస్వామ్య వ్యవస్థ ఉండేదని గుర్తు చేసిన ఆమె, కాల క్రమంలో మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కోల్పోయినప్పటికీ, ఇప్పుడు తిరిగి అన్ని రంగాల్లో రాణిస్తుండటం ఎంతో గర్వకారణం అన్నారు.

"మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వడం

సాంస్కృతిక మార్పుకు సంకేతంగా నిలుస్తోంది. అందం అంటే కేవలం రూపం కాదు..అది శక్తి, మేధస్సు, స్థితప్రజ్ఞతల సమ్మేళనం" అన్నారు సీతక్క. బజార్ మొత్తం చూసిన మిస్ వరల్డ్ పోటీదారులు ప్రతి మహిళతో మాట్లాడారు. వారు చూసిన ప్రతి స్టాల్ వెనుక ఓ సక్సెస్ స్టోరీ. ఒక్కరైతే బస్సు ఓనర్. ఇంకొకరు పౌల్ట్రీ వ్యాపారం నిర్వహించే నిర్వాహకురాలు. ఒక్కొక్కరి గొంతు వెనుక ఒక గొప్ప గాథ ఉంది. 46 లక్షల మంది మహిళలు వడ్డీ లేని రుణాలతో వ్యాపారాలు చేస్తూ సంపద సృష్టిస్తున్నారు. వారు తీసుకున్న లోన్లు 100% తిరిగి చెల్లిస్తున్నారనీ మంత్రి సీతక్క పేర్కొన్నారు. అంతర్జాతీయ అతిథుల ముఖాల్లో ఆశ్చర్యం మెరిపింది. వారంతా బజార్‌ను సందర్శించిన తర్వాత ఇది నిజమైన శక్తి కేంద్రం అని కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ Earn, Empower, Evolve లక్ష్యంగా సామాజిక మార్పు కోసం ఇందిరా మహిళా శక్తి బజార్ పనిచేస్తుందని తెలిపారు.

తెలంగాణ మహిళలు చరిత్రను తిరగరాస్తున్నారని వెల్లడించారు. తెలంగాణ మహిళల శక్తి మీలో నింపుకొని సాధికారత ,సామాజిక మార్పు సందేశాన్ని ప్రపంచ దేశాల్లో ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు మంత్రి సీతక్క. జైహింద్, జై తెలంగాణ, జై ఇందిరా మహిళా శక్తి అంటూ తన ప్రసంగాన్ని ముగించారు మంత్రి సీతక్క.

అంతకుముందు సెర్ప్ ఉద్దేశాలను లక్ష్యాలను సీఈవో దివ్య దేవరాజన్ వివరించారు. మహిళా సంఘాలు సాధించిన ప్రగతిని విజయాల డాక్యుమెంటరీని ప్రదర్శించారు. మహిళా సంఘాల చే రూపొందించిన వస్తువులను మిస్ వరల్డ్ పోటీదారులకు బహుకరించారు నిర్వాహకులు.

# కేసీఆర్ కు కవిత లేఖ వేరు కుంపటికి రెడీ అయిందా?

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 22**

బీఆర్ఎస్ పట్ల కవిత తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారని ప్రచారం జోరుగా జరుగుతుండగా.. ఆమె పేరుతో తాజాగా బయటకు వచ్చిన ఓ లేఖ కలకలం రేపుతోంది. ఇందులో ఆమె బీఆర్ఎస్ రజతోత్సవ సభపై తన అభిప్రాయాన్ని వెల్లడించారు. నెగిటివ్ - పాజిటివ్ ఫీడ్ బ్యాక్ అని కేసీఆర్ కు కవిత లేఖ రాసినట్లుగా చెబుతున్నారు. రజతోత్సవ సభలో కేసీఆర్ ప్రసంగంలోని ప్లస్, మైనస్ లను లేఖ ద్వారా వివరించారు కవిత. ఆపరేషన్ కగార్ ను వ్యతిరేకించడం , పహల్గం మృతులకు మౌనం పాటించాలని కోరడం , రేవంత్ పేరును ప్రస్తావించకుండానే కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అయిందని చెప్పడం బాగుందని లేఖలో పేర్కొన్నారు. నెగిటివ్ ఫీడ్ బ్యాక్ లో మాత్రం సంచలన అంశాలను ప్రస్తావించారు.మొత్తం ప్రసంగంలో కేవలం రెండు నిమిషాలు మాత్రమే బీజేపీని టార్గెట్ చేయడంతో, భవిష్యత్ లో బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుంటుంది అనే సందేశం వెళ్లేందుకు కారణం అయిందని పేర్కొన్నారు. తనను జైలుపాలు చేసిన బీజేపీని విమర్శించకపోవడం వ్యక్తిగతంగా తనకు అసంతృప్తిని మిగిల్చినదని ప్రస్తావించారు. అలాగే , బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశాలను ప్రస్తావించకపోవడం, ఎస్సీ వర్గీకరణపై మాట్లాడకపోవడం పట్ల చాలామంది అసంతృప్తిగా ఉన్నారని చెప్పుకొచ్చారు. అలాగే, స్టేజ్ పై బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉన్న నేతలను మాట్లాడించాల్సింది అని తన అభిప్రాయాన్ని లేఖ ద్వారా వెల్లడించారు కవిత. అయితే , ఈ లేఖ ఆమె రాసిందని అంటున్నా పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆమెకు కేసీఆర్ వద్ద స్వేచ్ఛగా మాట్లాడే అవకాశం ఉంటుందని, అలాంటిది లేఖ రూపంలో తన



అభిప్రాయాన్ని వెల్లడించే అవకాశం లేదని కొట్టిపారేస్తున్నారు. అయితే, కవిత జైలు నుంచి బయటకు వచ్చాక ఆమెను రాజకీయాలకు దూరంగా ఉండాలని కేటీఆర్ ఆదేశించారని తెలుస్తోంది. అన్నయ్య మాటకు విలువ ఇవ్వకుండా కవిత వ్యవహరిస్తుండటంతో కేసీఆర్ దగ్గరకు వెళ్లేందుకు కవితకు డోర్లు క్లోజ్ అయ్యాయని , ఈ కారణంగానే ఆమె లేఖ ద్వారా తన అభిప్రాయాన్ని వెల్లడించారని వాదనలు వినిపిస్తున్నాయి.ఆమె వేరుకుంపటికి రెడీ అయ్యేఈ లేఖ రాసి ఉంటుందని అంటున్నారు.

# కొమురవెల్లి రైల్వే స్టేషన్ దసరా రోజున ప్రారంభం

**సిద్దిపేట జిల్లా నివాస్ న్యూస్ మే 22**

తెలంగాణలో అత్యంత ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాలలో కొమురవెల్లి మల్లన్న ఆలయం ఒకటి. సిద్ధిపేట జిల్లా చేర్యాల మండలం కొమురవెల్లి గ్రామంలోని ఒక కొండపై ఈ ఆలయంలో మల్లిఖార్జున స్వామి కొలువై ఉన్నాడు. సిద్ధిపేట నుంచి సుమారు 24 కి.మీ. హైదరాబాద్ నుంచి సుమారు 90 కి.మీ. దూరంలో ఈ ఆలయం ఉంటుంది. ప్రతి ఏటా కొమురవెల్లి మల్లన్నను 25 లక్షల మందికి పైగా భక్తులు దర్శించుకుంటారని అంచనా. ముఖ్యంగా జాతర సమయంలో భక్తుల రద్దీ విపరీతంగా ఉంటుంది. సాధారణ రోజుల్లో కూడా రోజుకు 5 నుంచి 10 వేల మంది భక్తులు వస్తుంటారు.ప్రస్తుతం ఈ ఆలయానికి ప్రైవేటు వాహనాలు, బస్సుల్లో భక్తులు వస్తుంటారు. కొమురవెలి కి సుమారు 45 కి.మీ. దూరంలో జనగాం రైల్వే స్టేషన్ ఉంది. సికింద్రాబాద్ నుంచి కూడా లఖుదారం వంటి సమీప స్టేషన్లకు రైళ్లు అందుబాటులో ఉ ంటాయి. అక్కడి నుండి స్థానిక బస్సులు లేదా ప్రైవేట్ వాహనాల ద్వారా ఆలయానికి వెళ్తుంటారు. ఆలయం సమీపంలో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని ఎప్పట్నుంచో భక్తులు కోరుతున్నారు. దీంతో కొమురవెల్లి రైల్వే స్టేషన్ ఏర్పాటుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం అక్కడ నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. తాజాగా స్టేషన్ ప్రారంభ తేదీపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక అప్డేట్ ఇచ్చారు.

కార్యక్రమాలు

రైల్వే అభివృద్ధి వేగంగా జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఈ ఏడాది దసరా రోజున కొమురవెల్లి రైల్వే స్టేషన్‌ను ప్రారంభిస్తామని తెలిపారు. ఇది భక్తులకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించే అవకాశం



ఉంటుందన్నారు. ఇవాళ వరంగల్, కరీంనగర్, బేగంపేట స్టేషన్లను ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. బేగంపేట రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కిషన్ రెడ్డి దసరా రోజున కొమురవెల్లి స్టేషన్ ప్రారంభిస్తామని చెప్పారు. ఇక యాదగిరిగుట్ట కు కూడా ఎంఎంటీఎస్ పనులు ప్రారంభిస్తామని కిషన్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణలో రూ. 80 వేల కోట్ల పనులకు సంబంధించి ప్లాన్లు జరుగుతున్నాయని, రాబోయే నాలుగేళ్లలో రాష్ట్రంలో విప్లవాత్మక కార్యక్రమాలు చేసి చూపిస్తామని ఆయన తెలిపారు.

కేంద్రం

రైల్వే ప్రాజెక్టులకు భూసేకరణ సమస్య ఉందని రాష్ట్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా భూసేకరణ చేసి ఇవ్వాలని ఆయన కోరారు. దేశవ్యాప్తంగా 1300 రైల్వే స్టేషన్లు అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించిందని 2026 నాటికి 40 రైల్వే స్టేషన్లు అభివృద్ధి చెందబోతున్నాయని చెప్పారు. బేగంపేట రైల్వే స్టేషన్‌లో అన్ని విభాగాల్లో మహిళా సిబ్బందే ప్రజలకు సేవలు అందించబోతున్నట్లు కిషన్ రెడ్డి వెల్లడించారు.

# కేటీఆర్ సర్వతో మలేషియా జైలు నుంచి విడుదల...కలిసి కృతజ్ఞతలు చెప్పిన బాధితులు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 22**

హైదరాబాద్: మలేసియాలో జైలు పాలైన తెలంగాణ వాసులు.. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ చొరవతో విడుదలై బుధవారం హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఈ ప్రక్రియలో కీలకంగా వ్యవహరించిన ఖానాపూర్ భారాస నేత భూక్యా జాన్సన్‌నాయక్‌తో కలిసి బుధవారం నందినగర్‌లోని నివాసంలో కేటీఆర్‌ను బాధితులు, వారి కుటుంబసభ్యులు కలిశారు. ఈ సందర్భంగా భావోద్వేగానికి గురైన వారిని కేటీఆర్ అనునయించారు. అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కడెం మండలం లింగాపూర్, దస్తురాబాద్ మండలం మూన్యాల్‌కు చెందిన ఆరుగురు ఉపాధి కోసం గత సంవత్సరం మలేసియాకు వెళ్లారు. అక్కడ ఓ కేసులో అరెస్టయ్యారు. ఈ విషయం కేటీఆర్ దృష్టికి రావడంతో.. ఆయన తమ పార్టీ నేత జాన్సన్ నాయక్‌తో మాట్లాడి వారి విడుదలకు ప్రయత్నించాలని కోరారు. కేటీఆర్ సూచనతో మార్చిలో మలేసియా వెళ్లిన జాన్సన్.. జైల్లో ఉన్న లింగాపూర్ గ్రామానికి చెందిన రాచకొండ నరేశ్, తలారి భాస్కర్, గురుజాల శంకర్, రాజేశ్వర్, గుండా శ్రీనివాస్, మూన్యాల్ గ్రామానికి చెందిన యమునూరి రవీందర్‌ను కలిశారు. అక్రమ ఆయుధాల కేసులో అరెస్టయ్యారని తెలుసుకున్న జాన్సన్.. సొంత నిధులతో స్థానిక న్యాయవాదులను నియమించి.. న్యాయపరమైన ప్రక్రియ వేగవంతంగా జరిగేలా



చూశారు. మే 12న మలేసియాకు మళ్లీ వెళ్లి.. అక్కడి కోర్టు విధించిన జరిమానా చెల్లించి, వారిని స్వదేశానికి తీసుకొచ్చారు.

# నంబాల ఎన్ కౌంటరపై, ఆపరేషన్ కగార్ ఘటనల అన్నింటిపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టాలి

నివాస్ న్యూస్ ప్రతినిధి. లేనిపక్షంలో సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించాలి కూనంనేని సాంబశివరావు. నిన్న ఛత్తీస్ గడ్ ఎన్ కౌంటర్ లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు పలువురు మావోయిస్టుల ఎన్ కౌంటర్ లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకవేళ కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోతే సుప్రీంకోర్టు ఈ కేసును సుమోటోగా స్వీకరించి న్యాయ విచారణకు ఆదేశించాలన్నారు. నంబాల ఎన్ కౌంటర్ పై అనేక సందేహాలు వ్యక్తం అవుతున్నాయని, ఈ వయసులో అడివిలో ఉన్నారా? లేదా తీసుకెళ్లి అక్కడ మట్టుపెట్టారా అనే కథనాలు వస్తున్నాయన్నారు. దీంతోపాటు గత కొంతకాలంగా జరుగుతున్న మావోయిస్టుల, ఆదివాసీల ఎన్ కౌంటర్ల పై కూడా విచారణలో చేర్చాలని, ఆపరేషన్ కగార్ మొదలైన నాటి నుండి ఇప్పటివరకు జరిగిన విచారణ అంశంలో చేర్చాలని కోరారు. నిన్నటి ఘటనపై ప్రధాని మోడీ, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా శత్రుదేశంపై విజయం సాధించిన రీతిలో స్పందించడం విచారకరమని తెలిపారు. స్థానిక ప్రజల హక్కులు, వనరుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్న వారిని ఏకపక్షంగా ఎన్ కౌంటర్ చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఇది శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యగా చూడాలని అన్నారు. 2026 మార్చి




31 వరకు నక్సలైట్లను అంతముందిస్తామని లక్ష్యంగా పెట్టుకునిమరి ఎన్ కౌంటర్లు చేస్తుండడం, మరోపక్క తాము శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు ప్రకటిస్తున్నప్పటికీ పట్టించుకోకపోవడం ద్వారా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఎన్ కౌంటర్లకు పాల్పడుతున్న విషయం స్పష్టమవుతుందన్నారు. ఇది ప్రజాస్వామిక హక్కులకు విఘాతం కలిగించే అంశమని, వీటన్నింటినీ పరిగణలోకి తీసుకొని సుప్రీంకోర్టు న్యాయ విచారణ చేపట్టవలసిన అవసరం ఉందని సాంబశివరావు తెలిపారు.

# వెంకటాపురంలో వందేళ్ల తర్వాత భూముల రీ-సర్వే ప్రారంభం

## రైతులు సహకరించాలని అధికారుల విజ్ఞప్తి





**నూగురు వెంకటాపురం నివాస్ న్యూస్ మే 22:**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ-సర్వే ప్రక్రియకు ములుగు జిల్లాలో ఊపొచ్చింది. వెంకటాపురం మండలంలోని నూగూరు జి గ్రామంలో వంద సంవత్సరాల తర్వాత భూసర్వే జరగబోతున్నది. బ్రిటిష్ పాలన కాలంలో చివరిసారిగా భూముల సర్వే జరిగిందని, ప్రస్తుతం అధికారికంగా 53 సర్వే నెంబర్లు, 194 సబ్ నెంబర్లకు సంబంధించి రీ-సర్వే జరగనున్నదని ములుగు కలెక్టర్ వెల్లడించారు. ఈ సందర్భంగా నేడు అవగాహన కార్యక్రమం నిర్వహించగా, అదనపు కలెక్టర్ సిహెచ్. మహేందర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు, ఎమ్మార్వో లక్ష్మీరాజయ్య, సర్వేయర్ పాయం వీరస్వామి పాల్గొన్నారు. ఈ భూ సర్వేలో ఎలాంటి మార్పులు, చేర్పులు జరగవని స్పష్టంగా పేర్కొన్న అదనపు కలెక్టర్, రైతులెవ్వరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. సర్వే ప్రక్రియ కేవలం భూక్షేత్ర సమాచారాన్ని నవీకరించేందుకు మాత్రమే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మే 23వ తేదీ నుండి తాసిల్దార్ కార్యాలయంలో మ్యాప్ మార్కింగ్, సంబంధిత పత్రాలను అందజేయనున్నట్లు ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, భవిష్యత్ భూసంబంధిత సమస్యలు నివారించేందుకు ఇది మంచి అవకాశం కావచ్చని అధికారులు సూచించారు.

## అద్దె భవనాలకే పరిమితమైన సహకారం

రేగిడి: **నివాస్ న్యూస్ ప్రతినిధి** మండలంలోని సంకిలి, రేగిడి వ్యవసాయ ప్రాథమిక సహకార సొసైటీలు అద్దె భవనాల్లోనే కొనసాగడంతో సిబ్బంది, రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ సొసైటీలకు పక్కా భవనాల నిర్మాణాలకు జాప్యం ఎందుకో అధికారులకే ఎరుకని రైతులు విమర్శిస్తున్నారు. ఈ సహకార సొసైటీలకు 39 గ్రామపంచాయతీలలో 13 గ్రామపంచాయతీలకు సంకిలి సొసైటీలో సుమారు 3,868 మంది రైతులు, రేగిడి సొసైటీకి 26 గ్రామపంచాయతీలకు 15,608 మంది రైతులకు సహకారం అందిస్తుంది. అద్దె భవనాలలో సొసైటీలు ఉండడంతో ఇరుకు గదుల్లోనే సిబ్బంది విధులు నిర్వహించడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ఎన్నో ఏళ్ల నుంచి ఈ సొసైటీలకు పక్కా భవనాలు లేక అద్దె కొంపలోనే కొనసాగుతున్నాయి.

# శ్రీ గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

## ఎమ్మెల్యే పాయం కి ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటి సభ్యులు

**అశ్వాపురం మండలం నివాస్ న్యూస్ మే 22**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం చింతలచెరువు గ్రామం లో యాదవులుచే నూతనంగా నిర్మిచబడిన గంగ గుడిలో గంగమ్మ మరియు పోతురాజు విగ్రహముల ప్రతిష్ట కార్యక్రమనికి ముఖ్య అతిధిగా విచ్చేసి గంగమ్మ తల్లిని దర్శించ్చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన పినపాక ఎమ్మెల్యే పాయం అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గారికి శాలువాతో సత్కరించారు వారు మాట్లాడుతూ ఈరోజు గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరై గంగమ్మ తల్లిని దర్శించుకోవడం చాలా ఆనందకరమని ఈ గుడి నిత్యం భక్తులతో పూజలు అందుకుంటుందని గుడికి సంబంధించి పూర్తి సయ సహకారాలు అందిస్తామని తెలియజేసిన లిపినపాక నియోజకవర్గ శాసనసభ్యులుపాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క



కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యేలూమీ ఆలోచనేంటో చెప్పండి సీఎం రేవంత్ రెడ్డి రివ్యూలు

**జిల్లాల వారీగా ఎమ్మెల్యేలతో సీఎం మీటింగ్ పై సర్వత్రా చర్చ**

**లోకల్ బాడీ ఎన్నికలకు గ్రౌండ్ రిపోర్ట్ రెడీ చేస్తున్నారా?**

**పాలనపై ఎమ్మెల్యేల అభిప్రాయం తీసుకుంటున్నారా**

**ఇంటెలిజెన్స్ రిపోర్టును, ఎమ్మెల్యేలతో భేటీలో వచ్చిన అంశాలను చెక్ చేసుకుంటున్నారా?**

**తనతో భేటీ అయిన వాళ్ల పనితీరును అంచనా వేస్తున్నారా?**

**ఇప్పటికే మూడు జిల్లాల ఎమ్మెల్యేతో భేటీ పూర్తి**

**చర్చనీయాంశంగా మారిన ముఖ్యమంత్రి రివ్యూలు**

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 22**

హైదరాబాద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల వారీగా రివ్యూలు చేస్తున్నారు. ఎమ్మెల్యేలతో విడివిడిగా మాట్లాడుతున్నారు. ఇప్పటికే మూడు జిల్లాల రివ్యూలు పూర్తయ్యాయి. సమస్యలు ఏం ఉన్నాయ్..? ఏం చేద్దాం..? మీ పనితీరు ఎలా ఉంది.. ప్రభుత్వ పనితీరు ఎలా ఉంది? అంటూ ఆరా తీస్తున్నారని సమాచారం. ఎమ్మెల్యేల ఆలోచనలేంటో చెప్పాలని కోరుతున్నారు. ఎమ్మెల్యేలకు ఉన్న ప్రజాసంబంధ అవసరాలు, బాధలు వినేందుకు తాను సిద్ధమంటున్నారు. ఇప్పటి వరకు నాగర్ కర్నూల్, మేడ్చల్ మల్కాజ్ గిరి, మెదక్ జిల్లాల ఎమ్మెల్యేలతో మాట్లాడారు. గతంలో మాదిరి కాకుండా ఈసారి ఒక్కో ఎమ్మెల్యేతో విడివిడిగా భేటీ అయినట్టు తెలిసింది. ప్రతి ఎమ్మెల్యేతో 10 నుంచి15 నిమిషాలపాటు మాట్లాడిన సీఎం ఎమ్మెల్యేల అభిప్రాయాలను వినడంతోపాటు వారికి దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. నియోజకవర్గాల వారీగా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసుకురావాలని, కాంగ్రెస్ నుంచి గెలిచిన ప్రతి ఎమ్మెల్యే తనకు సమానమేనని, అందరికీ తగిన ప్రాధాన్యం ఉంటుందన్నారు.

పంచాయతీ ఎన్నికల కోసమేనా

రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధమవుతన్నట్టుగా కనిపిస్తోంది. ఇందులో భాగంగానే సీఎం జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నారని, నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలతో మాట్లాడుతున్నారని సమాచారం. ఈ క్రమంలోనే సర్పంచులకు ప్రభుత్వం బకాయి పడి ఉన్న బిల్లులను రిలీజ్ చేసిందని సమాచారం. రూ. 10 లక్షల లోపు ఉన్న బిల్లులను ప్రభుత్వం రిలీజ్ చేసింది. నిన్న ఒక్క రోజే 153 కోట్ల రూపాయలు పెండింగ్ బిల్లులను ప్రభుత్వ విడుదల చేసింది. త్వరలోనే




రైతు భరోసా వేసేందుకు కూడా సిద్ధమవుతోందని సమాచారం. జూన్ లో పంచాయతీ ఎన్నికల నిర్వహిస్తే ఎలా ఉంటుందనే ప్రస్తావన కూడా ఈ సందర్భంగా వచ్చినట్టు సమాచారం. మొదట పంచాయతీ ఎన్నికలు నిర్వహించి.. ఆ తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించనుందనే చర్చ ఉంది.

సీఎం దగ్గర ఇంటెలిజెన్స్ రిపోర్ట్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో నియోజకవర్గాల వారీగా ఇంటెలిజెన్స్ రిపోర్టు ను తెప్పించుకున్నట్టు తెలుస్తోంది. ప్రభుత్వం ఇప్పటికే పలు హామీలను అమలు చేసిన దరిమిలా గ్రౌండ్ రిపోర్ట్ ఏమిటన్న అంశంపై క్షేత్ర స్థాయిలో వివరాలు సేకరించారని తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఎమ్మెల్యేలతో విడివిడిగా భేటీ అవుతూ.. స్థానిక అంశాలపై చర్చిస్తూ వాటిని పరిష్కరించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోంది. ఎమ్మెల్యేలతో మాట్లాడుతున్న క్రమంలో వారి పనితీరుపైనా చర్చ జరుగుతోందని సమాచారం.

# నాగారం ప్రెస్ క్లబ్ మూడవ వార్షికోత్సవ నూతన కార్యాలయం ప్రారంభం వేడుకలు








మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే, 22నివాస్ న్యూస్ ప్రతినిధి:- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండలంలో ప్రెస్ క్లబ్ ఆఫ్ నాగారం మూడవ వార్షికోత్సవాన్ని పురస్కరి ంచుకుని గురువారం నాడు అధ్యక్షుడు శివకుమార్ ఆధ్వర్యంలో నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రెస్ క్లబ్ ఆఫ్ నాగారం నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ వేడుకల్లో నాగారం మాజీ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్ ,మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి, దమ్మాయిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్ప రామారావు, నాగారం వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. అనంతరం, ప్రెస్ క్లబ్ ఆఫ్ నాగారం అధ్యక్షుడు శివకుమార్ అతిథులను శాలువాతో సన్మానించి, క్లబ్ షీల్డ్‌లను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఆఫ్ నాగారం అధ్యక్షుడు శివకుమార్ తో పాటు జనరల్ సెక్రెటరీ రజినీకాంత్, వైస్ ప్రెసిడెంట్ చంచల సంతోష్ ముదిరాజ్ , వైస్ ప్రెసిడెంట్ నరేష్, జాయింట్ సెక్రెటరీ బసవ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ దినేష్ కుమార్, ట్రెజరర్లు గురుమూర్తి, బాలకిషన్, సలహాదారులు గండి కరుణాకర్ గౌడ్, నరేష్ రెడ్డి నరసింహ, చిత్తారి రాజు, సతీష్ కుమార్, సాయికరణ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు కేంద్రం గుడ్ న్యూస్ 2000 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయింపు

**హైదరాబాద్‌కు 2,000 ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపు**

**పీఎం ఈ-డ్రైవ్ పథకంలో భాగంగా కేంద్రం నిర్ణయం**

**కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామి వెల్లడి**

**దేశవ్యాప్తంగా ఐదు నగరాలకు మొత్తం 14,028 బస్సులు**

**రెండేళ్లలో రూ.10,900 కోట్ల ఆర్థిక కేటాయింపు**

**ఈ-అంబులెన్స్‌లు, ఈ-ట్రక్కులకు కూడా నిధులు**

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 22**

హైదరాబాద్ నగర ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. పర్యావరణ హితమైన ప్రజారవాణాను ప్రోత్సహించే దిశగా చేపట్టిన పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద నగరానికి 2,000 ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించినట్లు కేంద్ర భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ గురువారం ప్రకటించింది. ఈ నిర్ణయంతో హైదరాబాద్‌లో ప్రజా రవాణా వ్యవస్థ మరింత బలోపేతం కావడంతో పాటు, కాలుష్య నియంత్రణకు కూడా దోహదపడనుంది.

కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపుపై ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో తెలంగాణ, కర్ణాటక, ఢిల్లీ, గుజరాత్ రాష్ట్రాలపై ప్రధానంగా దృష్టి సారించారు. పథకం ప్రస్తుత దశలో బెంగళూరుకు సుమారు 4,500, ఢిల్లీకి 2,800, అహ్మదాబాద్‌కు 1,000, సూరత్‌కు 600 బస్సులతో పాటు హైదరాబాద్‌కు 2,000 ఎలక్ట్రిక్ బస్సులను అందజేయనున్నట్లు మంత్రిత్వ శాఖ ఒక అధికారిక ప్రకటనలో స్పష్టం చేసింది.

ఈ సందర్భంగా మంత్రి కుమారస్వామి మాట్లాడుతూ, "ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ఇప్పుడు సుస్థిర పట్టణ రవాణా దిశగా దృఢమైన అడుగులు వేస్తోంది. బెంగళూరు నుంచి ఢిల్లీ వరకు, నగరాలు ప్రజారవాణాను మరింత పరిశుభ్రంగా, సమర్థవంతంగా మార్చేందుకు ఎలక్ట్రిక్ బస్సులను చురుకుగా స్వీకరిస్తున్నాయి," అని తెలిపారు. "మేము కేవలం ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించడమే కాకుండా, నూతన ఆవిష్కరణలు మరియు పర్యావరణ స్పృహతో భారతదేశ రవాణా వ్యవస్థ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నాం" అని ఆయన వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పీఎం ఈ-డ్రైవ్ హామీని నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నామని కుమారస్వామి




పేర్కొన్నారు.

పీఎం ఈ-డ్రైవ్ కార్యక్రమం ద్వారా ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2026 వరకు రెండేళ్ల కాలంలో రూ.10,900 కోట్ల మొత్తం ఆర్థిక వ్యయంతో 14,028 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ పథకం ప్రపంచంలోనే అతిపెద్ద జాతీయ ప్రయత్నాలలో ఒకటిగా నిలుస్తుందని, సకాలంలో బస్సుల పంపిణీ, కార్యాచరణ సంసిద్ధత, మరియు భాగస్వామ్య రాష్ట్రాలతో వ్యూహాత్మక భాగస్వామ్యాలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు.

ఈ పథకం కింద డిమాండ్ ఇన్సెంటివ్‌ను పొందేందుకు ఈవీ కొనుగోలుదారులకు ఈ-వోచర్లను కూడా భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టింది. అంతేకాకుండా, పీఎం ఈ-డ్రైవ్ పథకంలో భాగంగా ఈ-అంబులెన్స్‌లు, ఈ-ట్రక్కుల కోసం కూడా చెరో రూ.500 కోట్లు కేటాయించారు. రోగుల సౌకర్యవంతమైన రవాణా కోసం ఈ-అంబులెన్స్‌ల వినియోగాన్ని ప్రోత్సహించడం ఈ పథకం యొక్క ఉద్దేశ్యం. అదేవిధంగా, వాయు కాలుష్యానికి ప్రధాన కారణమవుతున్న ట్రక్కుల స్థానంలో ఈ-ట్రక్కులను కూడా పథకంలో చేర్చారు

# రైతులకు పచ్చిరొట్ట జిలుగు విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే  పాయం వెంకటేశ్వర్లు

**రైతు పక్ష పార్టీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పాయం**

**ఎమ్మెల్యే పాయం కి ఘన స్వాగతం పలికిన వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు**

**అశ్వాపురం మండలం నివాస్ న్యూస్ మే 22**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం నెల్లిపాక గ్రామం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో నిర్వహించిన పచ్చిరొట్ట,జీలుగు విత్తనాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన లిపినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు లి వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతీ ప్రభుత్వం అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు సంక్షేమ ప్రభుత్వం అని తెలిపారు.. దేశం లో ఎక్కడ లేని విదంగా ఒక్క తెలంగాణ రాష్ట్ర0 లోనే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర మంత్రి బట్టి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల , పొంగులేటి మరియు రాష్ట్ర మంత్రులు ఆధ్వర్యంలో రైతు సోదరులకు అద్భుతమైన పథకాలు అందిస్తుంది అని తెలియజేసిన లిపినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమంలో ఏ డి ఏతాతారావు ,సొసైటీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి ఏఓ చటార్జి , ఏ ఈ ఓ రమాదేవి గారు, సీఈఓ ఏవో,



వెంకట్ గారు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం ప్రభాకర్ రావును ప్రొక్లయిమ్డ్ అఫెండర్ గా ప్రకటించనున్న పోలీసులు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 22**


ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరోజు ప్రభాకర్ రావును ప్రొక్లయిమ్డ్ అఫెండర్ గా పోలీసులు ప్రకటించనున్నారు. పలుమార్లు విచారణకు పిలిచినా హాజరు కాకపోవడంతో ప్రొక్లయిమ్డ్ అఫెండర్ గా ప్రకటించనున్నారు. ప్రభకర్ రావు ను ప్రొక్లయిమ్డ్ అఫెండర్ గా ప్రకటించేందుకు మార్గం సుగమం అయ్యింది. హైదరాబాద్ పోలీసుల పిటిషన్ కు నాంపల్లి కోర్టు ఆమోదం తెలిపింది. కాగా జనవరిలోనే పోలీసులు పిటిషన్ దాఖలు చేయగా న్యాయవాదులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇరువర్గాల వాదనల అనంతరం కోర్టు తాజాగా తీర్పు ఇచ్చింది. ప్రభాకర్ రావు గడువులోపు న్యాయస్థానం ఎదుట హాజరుకావాలనీ ఆదేశించింది. గడువులోపు హాజరుకాకుంటే న్యాయస్థానం ప్రకటిత నేరస్థుడిగా గుర్తించనుంది. ప్రకటిత నేరస్థుడిగా ప్రకటిస్తే ప్రభాకర్ రావు స్థిర,చర ఆస్థులను జప్తు చేసే అవకాశం ఉంది. సాధారణ ప్రజలు ఎవరైనా ప్రభాకర్ రావును గుర్తిస్తే పట్టుకునేందుకు వీలు కలుగనుంది...



# కె ఆర్ ఎం బి ఎ శ్రీశైలం, సాగర్ నుంచి నీటి విడుదలకేఆర్‌బీఎం నిర్ణయం

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 22**


కె ఆర్ ఎం బిఎ వేసవిలో నీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ, ఏపీలకు కృష్ణా జలాలను విడుదల చేయడానికి కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్‌ఎంబీ) నిర్ణయించింది. శ్రీశైలం, సాగర్ జలాశయాల నుంచి నీటిని విడుదల చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. తాగునీటి అవసరాల కోసం ఏపీకి నాలుగు టీఎంసీలు, తెలంగాణకు 10.26 టీఎంసీల నీటిని విడుదల చేయనున్నట్లు కేఆర్‌ఎంబీ పేర్కొంది. ఈ నీటి వినియోగానికి సంబంధించి ప్రాజెక్టుల్లో నీటిమట్టాలపై సైతం బోర్డు క్లారిటీ ఇచ్చింది. శ్రీశైలం జలాశయంలో 800 అడుగుల వరకు, నాగార్జున సాగర్ ప్రాజెక్టులో 505 అడుగుల వరకు నీటిని వాడుకోవడానికి మాత్రమే అనుమతులు ఇచ్చింది. ఏపీ అవసరాల కోసం నాగార్జున సాగర్ కుడి కాల్వ ద్వారా రోజుకు 5,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని కేఆర్‌ఎంబీ చెప్పింది. శ్రీశైలంలో నీటి నిల్వ విషయంలో బోర్డు కీలక సూచనలు చేసింది. జులై నెలాఖరు వరకు శ్రీశైలం ప్రాజెక్టులో కనీసం 800 అడుగుల నీటిమట్టాన్ని కొనసాగించాలని ఉత్తర్వుల్లో ఆదేశించింది.



# మహిళా కాంగ్రెస్ నేతకు షోకాజ్ నోటీసులు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 22**

తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు కు మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అల్కా లాంబా షోకాజ్ నోటీసులు ఇచ్చారు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఛాంబర్ ముందు ఆయనకు వ్యతి రేకంగా ధర్నా చేయడమే గాక, పార్టీ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించారన్న ఆరోప ణలపై మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు మొగిలికి అఖిలభారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలాంబ షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఈ నెల 14న పార్టీ కార్యాలయంలో టీపీసీసీ చీఫ్ కు వ్యతిరేకంగా ధర్నా చేయడం పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించడమేనని, అది మీ స్థాయికి తగదని, పార్టీ లో పలు స్థాయిల్లో ఉన్న వారు తమ అభిప్రాయా లను సంబంధిత వేదికలపై, గౌరవప్రదంగా తెలియజే యవలని ఉంటుందన్నారు. అందుకు మీరు వ్యవహ రించిన తీరు పూర్తిగా పార్టీ క్రమశిక్షణకు వ్యతిరేకంగా ఉందని నోటీసులో అల్కా లాంబ పేర్కొన్నారు. సునీ తారావు పార్టీక్రమశిక్షణకు వ్యతిరేకించడంతో పాటు సంస్థకు నష్టం కలిగించే విధంగా వ్యవహరించారని ఆరోపించారు. నోటీసులు అందిన 7 రోజుల్లో లిఖిల పూర్వక సమాధానం పంపా లని లేకపోతే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అల్కాలాంబ హెచ్చరించారు. నామినేటెడ్ పదవులతో పాటు పార్టీపదవులను మహిళా కాంగ్రెస్ నేతలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 14న సునీతారావు తో పాటు పెద్ద సంఖ్యలో మహిళా నేతలు గాంధీభవన్లో ధర్నా చేసి సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్తో పాటు సీఎం రేవంత్ రెడ్డిపై కూడా ఆరోపణలు గుప్పించారు. గడచిన కొన్ని రోజులుగా నామినేటెడ్ పోస్టులతో పాటు పార్టీ పదవుల్లో తమకు ప్రాధాన్యత కల్పించాలని సునీతారావు చేస్తున్న ఆందోళనలు పార్టీలో హాట్ టాపిక్ గా మారాయి.



# శ్రీ హనుమాన్ జయంతోత్స ఘనంగా

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 22

హనుమంతుని జీవితం గురించి వివిధ గాథలు ప్రచారంలో ఉన్నాయి. ప్రధానంగా రామాయణంలో హనుమంతుడు శ్రీరాముని బంటుగానే ప్రస్తావింపబడింది. కొన్ని పురాణాలు , ఉపనిషత్తులు , సంప్రదాయ గాథలలో మరికొన్ని విషయాలు , కథలు ఉన్నాయి. ఇక జానపద సాహిత్యంలోనూ , వివిధ స్థలపురాణాలలోనూ కొల్లలుగా గాథలున్నాయి. ఈ వ్యాసంలో ప్రధానంగా వాల్మీకి రామాయణ ఇతివృత్తమైన గాథ క్లుప్తంగా ఇవ్వబడింది.

జననం

పుంజికస్థల అనే అప్సరస అంజన అనే వానర కాంతగా జన్మించెను. అతని తల్లి అంజన కథతో సంబంధం కలిగి ఉన్నది. అంజన అనే ఆడ వానరం మరియు కేసరి అనే పురుష వానరం యొక్క కుమారునిగా జన్మించాడు. గతంలో అంజన బ్రహ్మ న్యాయస్థానంలో ఒక అప్సరసలా ఉండేది. ఆమె బాల్యంలో ఒక ముని తపోభంగం కలిగించినందుకు శపించబడింది. ఆమె బాల్యంలో , కాళ్ళు ముడుచుకుని ధ్యానంచేసుకుంటున్న వానరాన్నిని చూసి , ఆశ్చర్యంతో ఉత్సాహభరితంగా , చిన్నపిల్ల అయిన అంజన వానరం పైన పండ్లు విసిరింది.

హఠాత్తుగా ధ్యానానికి భంగం కలిగిన వానరం రూపంలో ఉన్న ముని నిజరూపం పొంది , కోపంతో అంజనను , ఆమె ఎవరితోనైన ప్రేమలో పడిన్నప్పుడు వానరంగా మారమని శాపం ఇచ్చాడు. అంజన చేసిన తప్పు తెలుసుకుని ఆ మునిని క్షమాభిక్ష పెట్టమని యాచించింది మరియు ఆ ముని శాంతపడి ఆమె వానర రూపంలో ఉ న్నా , ఆమెను ఎవరైతే ఇష్టపడతారో మరియు శివుని అవతారమైన శిశువుకు ఆమె జన్మ ఇచ్చినప్పుడు ఆమె శాపం నుండి విడుదల అవుతుందని వరమిచ్చాడు.

అందువలన శాపవిమోచనానికి అంజన భూమిపైన జన్మించింది. అడవిలో నివాసం ఏర్పరచుకున్న అంజన ఒక రోజు ఒక పురుషుడిని చూసింది మరియు ఆమె అతనితో ప్రేమలో పడింది. ఆమె ప్రేమలో పడిన క్షణం నుండి , వెంటనే ఆమె వానర రూపంలోకి మారింది. ఆ మనిషి అంజన వద్దకు వచ్చి తన నామధేయం 'కేసరి' అని , వానారములకు రాజును అని తనను తాను పరిచయం చేసుకున్నాడు. అంజన వానర ముఖం కలిగి ఉన్నా అతనిని చూసి ఆశ్చర్యపోయింది మరియు ఇచ్ఛానుసారం వానరం మరియు మానవరూపాలను మార్చుకోగలిగిన శక్తి గల అతనిని చూసి అబ్బురపడింది.

అతను తనను వివాహమాడమని అంజనను కోరాడు. అంజన మరియు కేసరి ఆ అడవిలోనే వివాహం చేసుకున్నారు. అంజన శివుడికి పూజలు జరిపి తపస్సు చేసింది. సంతోషించిన శివుడు ఆమెను కోరిక కోరుకోమన్నాడు. అంజన , ముని శాపవిమోచనం కోసం శివుడిని తన కుమారుడిగా జన్మించమని కోరుకున్నది. శివ ఆమె అభ్యర్థనను ఆమోదించాడు.

ఇంకో వ్కెపు దశరధుడు , అయోధ్య రాజు సంతానం కోసం పుత్రకామేష్టి యజ్ఞం నిర్వర్తిస్తున్నాడు. తృప్తిచెందిన అగ్నిదేవుడు రాజుకు పవిత్రమైన పాయసం ఇచ్చాడు మరియు ద్కెవాంశసంభూతులైన సంతానం కోసం ఆ పాయసాన్ని అతని భార్యలకు పంచిపెట్టమని చెప్పాడు. రాజు , అతని పెద్ద భార్య అయిన కౌసల్యకు ఒక భాగం ఇచ్చాడు. ఆ పవిత్ర పాయస భాగాన్ని ఒక గాలిపటం దూరంగా తీసుకెళ్ళింది.

ఆ గాలిపటం ఆ పాయసభాగాన్ని(తీపి ఆహారము) అంజన తపస్య స్థలంలో పడవేసింది. మహాదేవుడు , అంజనా చేతుల్లో ఆ పాయసాన్ని ఉంచమని వాయు , గాలి దేవుడిని ఆజ్ఞాపించాడు. పాయసాన్ని చూసిన అంజన అది శివుని దీవేనలుగా భావించి సంతోషంగా ఆమె దానిని త్రాగింది.

ఆమె వానర ముఖంగల శివుని అవతారమైన శిశువుకి జన్మ ఇచ్చింది మరియు ఈ బాలుడు అంజనాదేవికి జన్మించటం వలన ఆంజనేయుడని , కేసరినందనుడని , వాయుపుత్ర లేదా పవనపుత్ర అంటే వాయువు యొక్క కుమారుడని వివిధ పేర్లతో ప్రసిద్ధి చెందాడు. తన బాల్యదశలో కూడా హనుమాన్ చాలా శక్తివంతమ్కెనవాడు. అతను , తన తండ్రిఅయిన కేసరి , తల్లి , అప్సర అంజన యొక్క శక్తి , వాయువేగం గలవాడు. హనుమాన్ జననం వలన అంజన శాపవిమోచనం పొందింది మరియు స్వర్గం తిరిగివెళ్ళింది.

భక్తులెందరో హనుమంతుణ్ణి ఆదర్శనీయ దైవంగా ఆరాధిస్తారు. అతణ్ణి మహాహాలుడు , బుద్ధిశాలి , కపిశ్రేష్టుడు , సర్వశాస్త్ర పారంగతుడు , స్వామిభక్తి పరాయణుడు , రామదూత అంటూ ఎన్నోవిధాలుగా ప్రస్తుతిస్తారు. తల్లి అంజనాదేవి కనుక అతణ్ని ఆంజనేయుడంటారు. అతని తండ్రి ఎవరనే విషయంలో శివమహాపురాణం , రామాయణం , పరాశరసంహిత మొదలైన గ్రంథాల్లోని వైవిధ్యగాథలతో అతడి దివ్యజననం ముడిపడి ఉంది.

హనుమాన్ , ఏడుగురు చిరంజీవులలో ఒకడు మరియు శ్రీరాముడికి ప్రచండమైన భక్తుడు. అతను లంక రాజు , రావణుడి బారి నుండి సీతను కాపాడి తిరిగి శ్రీ రాముడికి అప్పగించాడు. హనుమాన్ కథ , మన జన్మ యొక్క రహస్యం , శక్తి గురించి తెలుసుకోవటంలో మనకు సహాయపడుతుంది.

జన్మతః బలసంపన్నుడు అయిన ఆంజనేయుడు ఒకమారు ఉదయించుచున్న సూర్యబింబమును చూచి పండు అనుకొని తినుటకు ఆకాశమునకెగిరెను. అప్పుడు జరిగిన ఘటనలలో ఇంద్రుడు తన వజ్రాయుధంతో ఆ బాలుని దవడ (హనుమ) పై కొట్టెను. అలా కొట్టడం వల్ల ఆ బాలుని దవడకు చొట్ట పడినది. చొట్ట పడిన దవడ కలిగిన వాడవడం చేత హనుమంతుడనే పేరు వచ్చింది. తన కొడుకు దెబ్బ తిన్నందుకు ఆగ్రహించి , వాయుదేవుడు వీచటం మానివేశాడు. అపుడు బ్రహ్మాది దేవతలు హనుమంతున కనేక వరాలిచ్చి వాయుదేవుని శాంతింప జేశారు.

ఆంజనేయస్వామి అవతారాలు తొమ్మిది

హనుమంతుడు కూడా దుష్టశిక్షణ , శిష్టరక్షణ కోసం అవతారాలు ఎత్తాడు. అవి తొమ్మిది. హనుమన్నవావతారాలంటారు. పరాశర సంహితలో పరాశర మహర్షి వాటిని వివరించడం జరిగింది.

1. ప్రసన్నాంజనేయస్వామి.
2. వీరాంజనేయస్వామి.
3. వింశతిభుజాంజనేయ స్వామి.
4. పంచముఖాంజనేయ స్వామి.
5. అష్టాదశ భుజాంజనేయస్వామి.
6. సువర్చలాంజనేయ స్వామి.
7. చతుర్భుజాంజనేయ స్వామి.
8. ద్వాత్రింశాద్భుజాంజనేయస్వామి.
9. వానరాకార ఆంజనేయస్వామి

తంత్రశాస్త్రంలో హనుమంతుణ్ణి ఆరాధిస్తే సమస్త క్షుద్రపీడలు పటాపంచలై పోతాయి.

దశమహావిద్యలతో సమానమైన శక్తి కలవాడు ఆంజనేయుడు. హనుమంతుడు తంత్రదేవతలందరిలోకి అధికుడు. ఆంజనేయునికి అష్టసిద్ధులు ఉన్న కారణంగా ఆయనను ఉపాసించిన వారికి మానవాతీత శక్తులు లభిస్తాయి.

ఆయన అష్టసిద్ధులు

1. అణిమాసిద్ధి : శరీర పరిమాణం ఆవగింజంత చిన్నదిగా చేసుకోగల శక్తి.



2. మహిమాసిద్ధి : శరీర పరిమాణం పర్వతమంత పెంచుకోగల శక్తి.
3. లఘిమాసిద్ధి : శరీరం బరువును నువ్వుగింజ కన్నా తక్కువ బరువుగాచేసే శక్తి.
4. గరిమ : శరీరం బరువును పర్వతమంత బరువు పెరిగేలా చేసే శక్తి.
5. ప్రాప్తిసిద్ధి : ఎక్కడికైనా ప్రయాణించగల శక్తి.. దేనినైనా పొందగలిగే శక్తి.
6. పరకామ్యసిద్ధి : ఎవరూ తగ్గించలేని ఆత్మబలాన్ని కలిగిఉండే శక్తి.
7. వశిత్వసిద్ధి : అన్ని జీవులపైనా ఆధిపత్యాన్ని కలిగిఉండే శక్తి.
8. ఈశిత్వసిద్ధి : దేనినైనా సృష్టించగల మరియు దేనినైనా నాశనం చేయగల శక్తి.

శ్రీ హనుమంతుని ప్రదక్షిణాలు ఎలా చేయాలి ?

హనుమంతునకు ప్రదక్షిణములు ఇష్టం. ఏ దేవాలయానికి వెళ్ళినా మూడు ప్రదక్షిణాలు చెస్తాం. కాని హనుమంతుని ఆలయానికి వెళ్లినప్పుడు ఐదు ప్రదక్షిణాలు చేయాలి. 'ప్రదక్షిణన మస్కారాన్ సాష్టాంగాన్ పంచ సంఖ్యాయా' అని ఆర్ష వాక్యం. మామూలుగా ప్రదక్షిణాలు చేసేటప్పుడు కూడా ప్రదక్షిణ శ్లోకాలు చదువు కోవాలి. సకల రోగ , భూతప్రేత పిశాచాది భాధలు తొలగుటకు , అభీష్టకి ప్రదక్షిణాలు సుప్రసిద్దాలు. ప్రదక్షిణాలు చేసి సంతానం పొందిన వారెందరో ఉన్నారు. కాబట్టి భక్తులను ఏ బాధలో ఉన్నా ప్రదక్షిణాలకు ప్రోత్సహించండి. నియమాలు పాటించటం ముఖ్యం. రోజు ఒకే మారు 108 లేదా 54 అదీ చేయలేనివారు 27 పర్యాయాలు చేయాలి. పుష్పములు. వక్కలు , పసుపుకొమ్ములు వంటి వాటిని లెక్కించడానికి వాడటం మంచిది. ప్రదక్షిణాలు చేస్తూ చదవాల్సిన ధ్యానం.

'శ్రీహనుమన్ జయ హనుమాన్ జయ జయ హనుమాన్'

శ్లోఎఎ ఆంజనేయం మహావీరం – బ్రహ్మవిష్ణు శివాత్మకం

తరుణార్క ప్రభంశాంతం – రామదూతం నమామ్యహం

శ్లోఎఎ మర్కటే శ మహో త్సాహ – సర్వశోక వినాశన

శత్రూన్సంహర మాం రక్ష – శ్రియం దాపయ మే ప్రభో%శ్రీశ్రీ

%అని చదువు కొంటూ

ప్రదక్షిణాలు చేయాలి. కోరిక మేరకు మండలం ,అర్ధ

మండలం కాని ప్రదక్షిణాలు చేసి చివరిలో స్వామికి విశేషార్చన జరిపించి

"యాకృత్తై రేఖి: ప్రదక్షిణ త్రైం శ్రీ సువర్చలా సమేత హనుమాన్ సుప్రిత స్సుప్రసంనో వరదో భూత్వా మామాభీష్ట సిద్ధం దదాతు"

అని జలాన్ని అక్షతలతో వదలిపెట్టాలి. ప్రదక్షిణ కాలంలో బ్రహ్మచర్యం , శిర స్స్నానం , నేలపడక , సత్వికాహారం వంటి నియమాలు పాటించాలి.

ఆచరణ: భక్తులకు ఏ బాధలు కలిగినా నియమాలు చెప్పివారు ప్రదక్షిణాలు చేయునట్లు ప్రోత్సహించి వారి బాధలు స్వామిద్వారా తోలగునట్లు చేయాలి. హనుమత్ప్ర దక్షిణ ధ్యానం శిలాఫలకంపై చెక్కించి ఆలయాన అతికించాలి. మామూలుగా ఐదు ప్రదక్షిణాలు చేయమని భక్తులకు తెలపాలి.

అభిషేకం

పరమ వైష్ణవ శిఖామణి అయిన హనుమంతుడు రుద్రాంశ సంభూతుడు కాబట్టి ఆయనకు అభిషేకం ఇష్టం. అందులోనూ మన్యు సూక్త అభిషేకిస్తే పరమానంద భరితుడు అవుతాడు , కోరికల్ని తీరుస్తాడు. స్వామి పుట్టిన నక్షత్రం పూర్వభాద్ర రోజు తప్పకుండా చేయాలి. వారం వారం , నిత్యమూ చేయగలగటం మరీ మంచిది.

లిఆచరణ : మన్యుసూక్తం నేర్చుకొని భక్తులకు దాని విలువ తెలిపి ప్రతి పర్వదినానా దాతల ద్వారా అభిషేకం జరిపింపజేయాలి

మంగళ వార సేవ

మంగళవారంనాడు హనుమంతునకు శరీరంపై సింధూరం పూయటం చాల ఇష్టం. అంతా కుదురనివారు మూతికయినా తప్పక పూయాలి. సింధూరార్చన చేయటం , అరటి పండ్లు నివెదించటం చేయాలి. అందుకు కారణమైన విశేషగాథ ఉంది.

శనివార సేవ

హనుమంతుడు శనివారం జన్మించాడు. కాబట్టి ఆయనకు శనివారం ఇష్టమైనది. నాడు యథాశక్తి విశేషార్చన , సహస్రనామాదికం చేయాలి. భక్తులచే అప్పాలు , వడ మాల వంటి విప్రోత్సహించి చే యించి స్వామికి సంతృప్తి కలిగించాలి.

పంచ సంఖ్య

హనుమంతుడు పంచ (ఐదు) సంఖ్య ఇష్టం కాబట్టి చెసే ప్రదక్షిణాలు , నమస్కారాలు ఐదు చేయాలి. అరటి పండ్లు వంటి ఏవయినా ఐదు సంఖ్యలలో సమర్పించుట స్వామికి ప్రీతికరం.

హనుమజ్జయంతి

హనుమంతుడు వైశాఖ మాసంలో , కృష్ణ పక్షంలో , దశమితిథి పూర్వభాద్రా నక్షత్రం , శనివారం , కర్కాటక లగ్నంలో , వైధృతి యోగంలో జన్మిచాడు. ఇవి ఖగోళాది సకల ప్రమాణాలతో ఏ , కల్పంతర గాథలను బట్టి ఎవరో చేప్పారని భిన్న భిన్న తిథులలో హనుమజ్జయంతి కొందరు జరుపుతున్నారు. సాధారణంగా మే నెలలో వచ్చే వైశాఖ బహుళ దశమినాడు తప్పక జయంతి జరపాలి. వీటిని పంచాహ్నికంగా ఐదు రోజులు ఇలా శక్తి కొలది జరుపవచ్చు.

విశేషార్చనలు సామూహిక కార్యక్రమాలు నిర్వహించాలి.

ఆచరణ : సంవత్సరంలో ఈ ఒక్క జయంతినాడయినా భక్తులు మారేడుదళం , సింధూరం మల్లెపూలు లేదా తములపాకులు , తులసిదళం , ప్రోత్సహించి లక్షార్చన వంటి వాటితో జరిపించాలి

# సత్యం నిరూపితమైన రోజు....! – చుంచు కుమార్

## అనంచిన్నిపై తొలి కేసు కొట్టివేత సుప్రీంకోర్టు తుది తీర్పు
## ఫిర్యాదు కన్నా ముందే ఎఫ్ఐఆర్..!
## పోలీసు వ్యవస్థ అవినీతికి నిదర్శనం..!

హైదరాబాద్, మే 22 (నివాస్ న్యూస్):

దేశ న్యాయవ్యవస్థ చరిత్రలో ఓ మైలురాయి తీర్పు వెలువడింది. నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన జర్నలిస్టు అనంచిన్నివెలకటేశ్వరరావుపై ఖమ్మం 1టౌన్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన తప్పుడు కేసును సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఫిర్యాదు కన్నా ముందే ఎఫ్ఐఆర్ నమోదైన ఈ కేసు, పోలీసు వ్యవస్థ ఎలా దుర్వినియోగమవుతోందో స్పష్టం చేస్తోంది.

ప్లాన్డ్ ఎఫ్ఐఆర్ ౹ దేశ చరిత్రలో అరుదైన ఉదంతం:

2013 ఆగస్టు 15వ తేదీ, దేశం స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్న రోజే, ఖమ్మం పోలీసులు ఉదయం 6:00 గంటలకు ఫిర్యాదు అందిందని చెప్పి, కేవలం 11 నిమిషాల్లో ఎఫ్ఐఆర్ నమోదు, పంచనామా, ఇంటరాగేషన్ అన్నీ పూర్తి చేశారు. బాధితుడు హైదరాబాద్‌లో ఉండగా, అదే సమయానికి అక్కడికి పోలీసులు చేరడం అనుమానాలకు తావిచ్చింది.

అదే రోజే సెలవుదినం కాగా, న్యాయస్థానంలో ఎఫ్ఐఆర్ 14వ తేదీకే అందడం చట్టవ్యవస్థను నిందించే స్థితిని తీసుకొచ్చింది. దీనిపై అనంచిన్నివెలకటేశ్వరరావు హైకోర్టును ఆశ్రయించగా, అక్కడ ఆయనకు అనుకూలంగా తీర్పు వెలువడింది. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించినా, సుప్రీం కూడా అదే తీర్పును పునరుద్ధరించింది.

12 సంవత్సరాల న్యాయపోరాటం సత్యం నిలిచింది:

నిజాన్ని నమ్ముకున్న అనంచిన్నివెలకటేశ్వరరావు, ఎన్నో రికార్డులు, ఆధారాలతో న్యాయబద్ధంగా పోరాడారు. చివరికి ఆయన నిర్దోషిగా నిరూపితమయ్యారు. ఈ తీర్పు ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థ పట్ల నమ్మకాన్ని మరింత బలపరుస్తోంది.

చుంచు కుమార్ స్పందన:

ఈ సందర్భంగా అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ మాట్లాడుతూ, "ఈ తీర్పు ఒక జర్నలిస్టుని మాత్రమే కాదు, మొత్తం



Fourth Pillar ను న్యాయం చేసిందని చెప్పాలి. అనేకమంది జర్నలిస్టులు అక్రమ కేసులకు బలి అవుతున్న తరుణంలో ఇది వారికి ఒక మార్గదర్శకంగా నిలుస్తుంది. ధర్మం, న్యాయం, నిజాయితీతో పనిచేస్తే ఎంతకాలమైనా విజయం ఖాయమని ఈ తీర్పు చెబుతోంది," అన్నారు.

సమాజానికి సందేశం:

ఈ తీర్పు పోలీసు అధికారుల్లో మానవత్వం కోల్పోయిన వారికి గుణపాఠం కావాలి. అలాగే మీడియా స్వేచ్ఛను అణచివేయాలనే ప్రయత్నాలకు న్యాయవ్యవస్థ నుండి తగిన శిక్ష ఉందని ఇది సాక్ష్యంగా నిలుస్తుంది.

ఇది ఓ వ్యక్తిగత విజయం మాత్రమే కాదు ౹ ప్రజాస్వామ్యంలో వ్యవస్థలు నిజాయితీగా పని చేస్తే, చివరకు న్యాయం జరగడం ఖాయమన్న విశ్వాసానికి ముద్ర వేసిన తీర్పు. "సత్యమే విజయానికి మార్గం" అన్న వాక్యం ఈ రోజు నిజమైంది.

# జగన్‌ను మళ్లీ అధికారంలోకి రానివ్వొద్దు

నివాస్ న్యూస్ ప్రతినిధి గత వైసిపి ప్రభుత్వంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, మరోసారి జగన్‌ను అధికారంలోకి రాకుండా చూడాలని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు అన్నారు. బుధవారం నగరంలోని మొసానిక్ టెంపుల్‌లో టిడిపి జిల్లా మహానాడు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అశోక్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు చేపట్టినా, అక్రమంగా అరెస్టు చేశారన్నారు. సీనియర్ నాయకులు కళావెంకట్రావును సైతం అక్రమ అరెస్టు చేశారన్నారు. మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి, అవినీతి సొమ్ముతో ప్యాలస్‌లు కట్టారని విమర్శించారు. విశాఖపట్నంలో కట్టిన ప్యాలస్‌ను దేనికి ఉపయోగించాలో ఈ ప్రభుత్వానికి అర్థం కావడం లేదన్నారు. విజయనగరంలో ఉగ్రలింకులు ఎప్పుడూ చూడలేదని చెప్పారు. మాదకద్రవ్యాల వినియోగం ఉన్నచోట ఇలాంటివి జరుగుతాయని, గత




ప్రభుత్వంలో డ్రగ్స్ వినియోగమే అందుకు కారణమని ఆరోపించారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కోటి మంది సభ్యత్వం ఉన్న పార్టీ టిడిపి అన్నారు. రాష్టానికి పెట్టుబడులు వస్తున్నాయని, 8 లక్షల కోట్లు పెట్టుబడులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకు వచ్చారని తెలిపారు. పేదరికాన్ని నిర్మూలించడానికి ప్రతి ఇంటికీ ఒక వ్యాపారవేత్తను తయారు చేస్తున్నారన్నారు. నారా లోకేష్ పార్టీ కోసం పని చేసిన వారికి మాత్రమే పదవులు ఇస్తున్నారన్నారు. అందరం సమిష్టిగా పని చేసి విజయనగరం జిల్లాను టిడిపి అడ్డాగా తయారు చేసుకుందామన్నారు. కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కిమిడి కళావెంకట రావు, జోనల్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, ఎమ్‌పి కలిశెట్టి అప్పలనాయుడు, జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున, ఎమ్మెల్యేలు పూసపాటి అదితి గజపతి రాజు, బేబినాయన, కొండ్రు మురళీమోహన్, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ, మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, మాజీ స్పీకర్ కావలి ప్రతిభా భారతి, నాయకులు సుజరుకృష్ణ రంగారావు, కె.ఎ.నాయుడు, గద్దె బాబూరావు, ఐవిపి రాజు, కిమిడి మల్లిక్ నాయుడు, కరణం శివరామకృష్ణ, చౌదరి అవినాష్, మహంతి చిన్నం నాయుడు, ప్రసాదుల లక్ష్మి వర ప్రసాద్, బొద్దుల నరసింగ రావు పాల్గొన్నారు.

# అన్ని సౌకర్యాలూ ఉండేలా డిజైన్

శృంగవరపుకోట నివాస్ న్యూస్ ప్రతినిధి ఎస్‌కోటలో నూతన కోర్టు భవన నిర్మాణంలో అన్ని సౌకర్యాలూ ఉండేలా డిజైన్ రూపొందించాలని రోడ్లు భవనాల శాఖ ఇంజినీర్లను జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత ఆదేశించారు. ఎస్.కోట పట్టణంలో ప్రస్తుతం కొనసాగుతున్న అద్దె కోర్టు భవనం, శిథిలమైన పాత కోర్టు భవనాలు, మేజిస్ట్రేట్ క్వార్టర్ ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి బబిత బుధవారం పరిశీలించారు. కోర్టు భవనం పరిశీలనకు వచ్చిన జిల్లా జడ్జికి ఎస్.కోట జూనియర్ సివిల్ జడ్జి బి.కనకలక్ష్మి, న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు జి.సూరిదేముడు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా జడ్జి ఆర్ అండ్ బి ఇంజినీర్లు కోర్టు నూతన భవనం, మేజిస్ట్రేట్ క్వార్టర్ నిర్మాణానికి రూపొందించిన డిజైన్లను జిల్లా జడ్జి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నూతన కోర్టు ప్రాంగణంలో ఫిజికల్లీ చాలెంజ్డ్ కోసం ప్రవేశ ద్వారం, ట్రాన్స్ జెండర్లు, ఫిజికల్లీ ఛాలెంజ్ వ్యక్తులకు ప్రత్యేక టాయిలెట్స్, న్యాయవాదులు, కక్షిదారుల వాహనాల పార్కింగ్ కోసం సౌకర్యాలు ఉండేలా చూడాలని ఇంజినీర్లకు సూచించారు. ఇక నూతన కోర్టు భవనాలకు రూ. 8. 5కోట్లు, మేజిస్ట్రేట్ నివాస గృహం కోసం రూ. 2. 23కోట్లు, పాత భవనాల



తొలగింపును కోసం రూ. 7లక్షల నిధుల కేటాయింపు కోసం ప్రస్తుత డిజైన్లు రూపొందించామని ఆర్ అండ్ బి ఇంజినీర్లు ఎస్.కోట సెక్షన్ ఏఈ స్వామి, ఎల్.కోట సెక్షన్ ఏఈ శ్రీనివాస్ వెల్లడించారు. ఎస్.కోట నూతన కోర్టు నిర్మాణం జి2 విధానంలో ఉంటుందని, కోర్టు ప్రాంగణంలో ఎటిఎం, ప్రత్యేక కక్షిదారుల కోసం బాత్ రూములు, మరుగుదొడ్లు వంటివి డిజైన్ లో రూపొందించినట్టు ఇంజినీరింగ్ అధికారులు జిల్లా జడ్జికి వివరించారు. ఇక కొత్తవలస కోర్టు ప్రాంగణంలో కక్షిదారుల కోసం ప్రత్యేక బాత్ రూముల నిర్మాణానికి రూ. 4లక్షల నిధులు మంజూరుకు ప్రతిపాదించామన్నారు. ఇదిలావుండగా ఎస్.కోట నూతన కోర్టు భవనాల కోసం రూపొందించిన డిజైన్లను మరోదఫా పరిశీలించిన అనంతరం ఫైనలైజ్ చేసి హైకోర్టుకు నివేదించనున్నట్టు జిల్లా ప్రధాన న్యాయమూర్తి బబిత స్పష్టం చేశారు. కాగా బార్ అసోసియేషన్ హాలును జిల్లా జడ్జి పరిశీలించిన అనంతరం న్యాయవాదులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు సూరిదేముడు, కార్యదర్శి బీవీఎస్ రామారావు ఎస్.కోట కోర్టుకు అవసరమైన అకౌంటెంట్, ఇతర ఖాళీ పోస్టులను త్వరితంగా భర్తీ చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కోరారు. ఇక ఎస్.కోట జూనియర్ సివిల్ జడ్జిగా నూతన బాధ్యతలు స్వీకరించిన కనకలక్ష్మికి న్యాయవాదులు పూర్తిగా సహకరించి త్వరితగతిన కేసుల పరిష్కారానికి చేయూతనందించాలని జిల్లా జడ్జి బబిత సూచించారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం

## గ్లాసులలో మజ్జిగ పోసి భక్తులకు మజ్జిగ గ్లాసులు అందజేసిన జర్నలిస్టులు







నివాస్ న్యూస్ ప్రతినిధిపొన్నూరు : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా పొన్నూరు ఆంజనేయ స్వామి గుడిలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు తిరుమల శెట్టి ఉమా శంకర్ మాట్లాడుతూ హనుమాన్ దర్శనం కోసం వివిధ ప్రాంతాల నుండివేలాదిగా తరలి వస్తున్న భక్తులకు వారికి ఎటువంటి అలసటను ఇవ్వకుండగా దాహం తీర్చేందుకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కూడా పాల్గొని వచ్చిన భక్తులకు గ్లాసులలో మజ్జిగ పోసి భక్తులకు అందజేశారు జర్నలిస్టులు మాట్లాడుతూ ఇలాంటి మరెన్నో కార్యక్రమాలుకు జర్నలిస్టులుగా తమ వంతు కృషి చేస్తామని జర్నలిస్టులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలనాడు జ్యోతి దినపత్రిక ఏపీ స్టేట్ ఇంచార్జ్ ముద్రబోయిన భవాని ప్రసాద్, సత్యాగ్రహం దినపత్రిక పొన్నూరు నియోజవర్గ ఇంచార్జ్ జేనుల్లా మన పొనూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ ట్రెజరీ చిలకపాటి సింహాద్రి ఈసీ నెంబర్ పోలిశెట్టి విజయ్ కుమార్ చిల్లా అనిల్ నాయుడు పసుపులేటి మణి వర్మ తిరుమలశెట్టి జాహ్నవి, సన, మేఘనాథ్ పాల్గొనడం జరిగింది.

# సూళ్లూరుపేట రైల్వే స్టేషన్ ను ప్రారంభించనున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని




సూళ్లూరుపేట (తిరుపతి) నివాస్ న్యూస్ ప్రతినిధి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా సూళ్లూరుపేట నియోజకవర్గ కేంద్రంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసిన రైల్వే స్టేషన్ ను స్థానిక శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీతో కలిసి గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్. పెమ్మసాని చంద్రశేఖర్ గురువారం ప్రారంభించనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడి ఆదేశాల మేరకు అంతరిక్ష ప్రయోగ కేంద్రమైన శ్రీహరికోటకు, శ్రీ సిటీ, ఏపీఐఐసీ సెజ్ లోని రెండు లక్షలకు పైగా పనిచేసే ఉద్యోగస్తులకు, పులికాట్ సరస్సులోని పక్షుల పర్యాటక కేంద్రానికి అలాగే తడ ప్రాంతానికి ఉపకరించేలా, నిత్యం రాకపోకలు సాగించే వేలాది మంది ప్రయాణికులకు ఉపయోగపడేలా సూళ్లూరుపేట రైల్వే స్టేషన్ ను అత్యాధునీకరించారు.

దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలను ప్రధాని మోడీ వర్చువల్ గా ప్రారంభిస్తుండగా, ఆంధ్రప్రదేశ్ లో జరిగే ఈ రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవాన్ని పెమ్మసాని నేరుగా నిర్వహిస్తారు. గురువారం ఉదయం కేంద్ర సహాయ మంత్రి సూళ్లూరుపేటకు ఉదయం 8.30 కి రోడ్డు మార్గాన చేరుకోనున్నారు.

# అన్న క్యాంటీన్ లో ఆహారం నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి : జిల్లా కలెక్టర్



పల్నాడు జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిదిపేదలు, కార్మికులకు ఐదు రూపాయలకే కడుపు నింపేందుకు ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ లో పరిసరాల శుభ్రతకు, ఆహారం తయారీకి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అన్నారు. గురువారం నరసరావుపేట పట్టణం వినుకొండ రోడ్డులోని బస్టాండ్ సమీపంలో గల అన్నా క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఎస్.పి కె.శ్రీనివాసరావు, జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే ధనుంజయ్ ఇతర అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్లో ఏర్పాటు చేసిన భోజన సదుపాయాలను రుచి చూసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్న క్యాంటీన్లో ఆహారం తీసుకుంటున్న పలువురు ప్రజలను పలకరించి క్యాంటీన్ వసతుల గురించి, ఆహారం నాణ్యత గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజుకి ఎంత మంది అన్న క్యాంటీన్ అందిస్తున్న టిఫిన్, భోజనానికి ఎంతమంది వస్తున్నారు వివరాలు సేకరించారు. పేదల కోసం తయారు చేసే ఆహారం రుచిగా శుచిగా నిబంధనలకు లోబడి ఉండాలని సూచించారు.

# రాజధానిలో యాంటీ బాంబు టీమ్ మాక్ డ్రిల్

తుళ్లూరు : నివాస్ న్యూస్ ప్రతినిధి రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం వెంకటపాలెం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సీడ్ యాక్సెస్ రహదారిపై యాంటీ బాంబ్ టీమ్ గురువారం మాక్ డ్రిల్ నిర్వహించింది. పాక్ ఉగ్ర దాడి నేపథ్యంలో రక్షణ చర్యల్లో భాగంగా మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తుళ్లూరు డి ఎస్ పి మురళీకృష్ణ మాట్లాడుతూ.. రాజధాని ప్రాంతంలో భద్రత ను దృష్టిలో పెట్టుకుని గుంటూరు ఎ ఆర్ అడిషనల్ ఎస్పి ఆధ్వర్యంలో బాంబు డిస్పోజల్(బి డి) టీమ్ మాక్ డ్రిల్ చేపట్టిందని చెప్పారు. సీడ్ యాక్సెస్ రహదారి వెంట గుర్తు తెలియని ప్రదేశంలో బాంబు మెటీరియల్ ను ముందుగా దాచి ఉంచామని, డాగ్ స్క్వాడ్ ద్వారా దానిని ఖచ్చితంగా గుర్తించడం జరిగిందన్నారు. తనిఖీ టీం పనితీరు సరిగ్గా ఉందో లేదో తెలుసుకునేందుకు కూడా మాక్ డ్రిల్ నిర్వహించామన్నారు. రాజధాని ప్రాంతంలో డ్రోన్ ద్వారా భద్రతా చర్యలను పర్యవేక్షిస్తామన్నారు. రాజధాని నిర్మాణ పనులకు వివిధ రాష్ట్రాల నుంచి వేలమంది కొత్తవారు వస్తున్నారని, డ్రోన్ ల ద్వారా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తామన్నారు. నిర్మాణ సంస్థల ప్రతినిధులు తమ దగ్గర పని చేసే కార్మికులు, సిబ్బంది వివరాలను పోలీసు శాఖకు తెలపాలన్నారు. దీంతో నేర చరిత్ర కలిగిన వ్యక్తులను గుర్తించే వీలుంటుందని అన్నారు.

# వావ్ చీర కట్టులో నీ అంత అందంగా మరెవ్వరు ఉండరేమో..!




హీరోయిన్స్ ను మోడ్రన్ డ్రస్ ల్లో స్కిన్ షో డ్రస్ ల్లోనే చూడాలని అభిమానులు ప్రేక్షకులు కోరుకుంటూ ఉంటారు. స్కిన్ షో చేసే వారికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.. అంతెందుకు స్కిన్ షో ఎక్కువగా చేసే హీరోయిన్స్ యొక్క ఇన్ స్టా గ్రామ్ పేజ్ కే ఎక్కువ మంది ఫాలోవర్స్ ఉంటారు. అయితే కొద్ది మంది హీరోయిన్స్ చీర కట్టు లో కూడా చూపు తిప్పుకొనివ్వకుండా అందంగా ఉంటారు అంటూ ఇలాంటి ఫోటోలను చూసిన సందర్భంలో అనిపిస్తూ ఉంది. కీర్తి సురేష్ కెరీర్ ఆరంభం నుండే స్కిన్ షో కి దూరంగా ఉంటూ వచ్చింది. స్కిన్ షో చేయని హీరోయిన్స్ కు పెద్దగా ఆఫర్స్ దక్కిన సందర్భాలు ఇండస్ట్రీలో లేవు. ఈ మధ్య కాలంలో హీరోయిన్ అంటే మినిమం నడుము నాభి తొడలు చూపించాల్సిందే. కానీ కీర్తి సురేష్ మాత్రం వాటికి దూరంగా ఉంటూ ఇలా పద్దతైన చీర కట్టులోనే కనిపిస్తూ వచ్చింది. చీర కట్టు లో కనీసం నడుము అందం కూడా చూపించకుండా ఇంత అందంగా కనిపించగల హీరోయిన్ కీర్తి సురేష్ తప్ప మరెవ్వరు ఉండరేమో అంటూ అభిమానులు మాట్లాడుకుంటూ ఉన్నారు. ముద్దుగుమ్మ కీర్తి సురేష్ ఎరుపు చీరలో మెరిసి పోతుంది అంటూ అభిమానులు తెగ లైక్ చేస్తున్నారు. అందాలు ఆరబోయడం కంటే ఇలా చీర కట్టులో పద్దతైన అమ్మాయిగా నే కీర్తి సురేష్ ను చూడాలని తాము కోరుకుంటున్నాం అంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. మహానటి సినిమా తర్వాత పాన్ ఇండియా రేంజ్ లో గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ కీర్తి సురేష్ సర్కారు వారి పాట సినిమాలో కాస్త స్కిన్ షో చేసేందుకు ప్రయత్నించింది. ముందు ముందు మరింతగా స్కిన్ షో చేస్తుందా అనేది చూడాలి.

# జీరో సైజ్ నడుముతో మతి పోగొడుతోంది బాబోయ్



పదేళ్ల క్రితం వచ్చిన లవ్లీ సినిమా తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ శాన్వి శ్రీవాస్తవ. ఈ అమ్మడు మొదట్లో ఒకటి రెండు సక్సెస్ లు దక్కించుకున్నా ఆ తర్వాత మాత్రం అదృష్టం కలిసి రాకపోవడంతో ఫెయిల్యూర్ లను చవి చూడాల్సి వచ్చింది. ఫెయిల్యూర్స్ వల్ల ముద్దుగుమ్మ శాన్వి శ్రీవాస్తవ కొన్నాళ్ల పాటు కనిపించకుండా పోయింది. తిరిగి సినిమా ఇండస్ట్రీలో పాగా వేసేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. పదేళ్ల క్రితం లవ్లీ సినిమాలో ఎలా అయితే కనిపించిందో ఇప్పుడు కూడా అంతే ఫ్రెష్ ఫేస్ తో అందంగా కనిపిస్తుంది అంటూ ఈ ఫోటోలు చూస్తూ ఉంటే అనిపిస్తుంది. అందాల విందు విషయంలో ఈ అమ్మడు ముందు ఉంటుంది అనడంలో సందేహం లేదు. తాజాగా ఇన్ స్టా లో ఈమె షేర్ చేసిన ఈ ఫోటో అందరి హృదయాలను దోచుకుంటుంది అనడంలో సందేహం లేదు. కనిపించని కనిపించకుండా ఉన్న నడుము అందంను ఈమె చూపించింది. జీరో సైజ్ నడుముకు ప్రత్యక్ష సాక్ష్యం అన్నట్లుగా చాలా మంది ఈమె నడుముకు కామెంట్స్ చేస్తున్నారు. ఇండస్ట్రీలో అడుగు పెట్టి పదేళ్లు అయినా కూడా ఇంత అందంగా కనిపిస్తున్న శాన్వి శ్రీవాస్తవ కి యంగ్ హీరోలు ఇప్పటికైనా అవకాశం ఇవ్వాలంటూ ఆమె అభిమానులు కోరుకుంటున్నారు. సినిమాలతో సక్సెస్ అవ్వలేక పోతున్న శాన్వి ఇలా ఇన్ స్టా ఫోటోలతో అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఇలా అయిన మళ్లీ సినిమాల్లో ఈమెకు ఆఫర్స్ రావాలని ఆశిస్తున్నారు. కేవలం సినిమాల్లోనే కాకుండా ఈమె సిరీస్ ల్లో కూడా నటిస్తే బాగుంటుందనే అభిప్రాయం ను కొందరు వ్యక్తం చేస్తున్నారు.

# ఆదిపురుష్ బ్యూటీ చీర కట్టులో 'షో' అదుర్స్



తెలుగు లో చాలా సంవత్సరాల క్రితమే ఒక సినిమా లో నటించిన ముద్దుగుమ్మ కృతి సనన్ మళ్లీ ఇన్నాళ్లకు తెలుగు హీరో ప్రభాస్ తో కలిసి ఆదిపురుష్ సినిమా లో నటిస్తున్న విషయం తెల్సిందే. ఈ అమ్మడు ప్రస్తుతం బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా దూసుకు పోతుంది. స్టార్ హీరోలకు ఈమె మోస్ట్ వాంటెడ్. భాష ఏదైనా అందరూ హీరోయిన్స్ సోషల్ మీడియాలో ముఖ్యంగా ఇన్ స్టా లో అందాల ఆరబోత చేయడం కామన్ గా మారింది. బాలీవుడ్ లో ఎంతో మంది స్టార్ హీరోయిన్స్ తో పోల్చితే కృతి సనన్ అందాల ఆరబోత విషయంలో ఒక అడుగు ముందే ఉంటుంది అనడంలో సందేహం లేదు. కృతి సనన్ స్కిన్ షో చేసినా లేదంటే ఇలా చీర కట్టు లో కనిపించినా కూడా అభిమానులు ఆమెను ఆరాధిస్తూనే ఉంటారు.. అభిమానిస్తూనే ఉంటారు అనడంలో సందేహం లేదు. హీరోయిన్ గా ఈ అమ్మడు ఎంతటి బిజీగా ఉన్నా కూడా ఇలాంటి హాట్ ఫోటో షూట్స్ ను రెగ్యులర్ గా షేర్ చేసి అభిమానులను సంతృప్తి పర్చుతోంది.

## నివాస్ న్యూస్ సినిమా

# అందాల వేదిక.. నాభి అందాలతో స్టన్నింగ్ లుక్



బాణం అనే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన క్యూట్ హీరోయిన్ వేదిక ఆ తర్వాత తెలుగు తమిళం కన్నడ అని భాషా బేధాలు లేకుండా ప్రతి ఇండస్ట్రీలో కూడా సినిమాలు చేసుకుంటూ వస్తోంది. ఇక ఈ బ్యూటీ మొదట్లో చాలా హెూమ్లీ గా కనిపించినప్పటికీ ఇప్పుడు మాత్రం గ్లామర్ ప్రజెంటేషన్ తో ఆశ్చర్యపరస్తోంది. ఎప్పటికప్పుడు వేదిక సరికొత్త గ్లామరస్ ఫోటోషూట్స్ తో ఆకట్టుకుంటూనే ఉంది. ఇటీవల కాలంలో ఇన్స్టాగ్రామ్ లో అత్యధిక ఫాలోవర్స్ ను సంపాదించుకున్న వారిలో వేదిక కూడా టాప్ లిస్టులో ఉంటుంది అని చెప్పవచ్చు. ఈ బ్యూటీ మొదట్లో పెద్దగా గ్లామరస్ పాత్రల్లో అయితే కనిపించలేదు. ఇప్పుడు మాత్రం ఎలాంటి పాత్ర వచ్చిన సరే చేయడానికి సిద్ధంగా ఉన్నాను అని ఈ ఫోటోషూట్స్ ద్వారా చెప్పుకునే చెబుతోంది. గతంలో వేదిక బికినీ అందాలతో కూడా స్టన్ అయ్యేలా చేసింది. ఇక తెలుగులో ఆమె బాణం తర్వాత మళ్ళీ అలాంటి మంచి సినిమాలో కనిపించింది లేదు. మధ్యలో బాలయ్య బాబుతో అలాగే మరికొన్ని చిన్న సినిమాల్లో నటించింది కానీ అవి ఏమీ వర్కౌట్ కాలేదు. ఇక తమిళంలోనే ఎక్కువగా అవకాశాలు అందుకుంటూ స్టార్ హీరోయిన్ గా గుర్తింపు అందుకోవడానికి ప్రయత్నాలు అయితే చేస్తోంది. రీసెంట్ గా అమ్మడు నడుము అందాలను హైలెట్ చేసిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసుకుంది. ఇంతకుముందు వేదిక బికినీలో కనిపించినప్పటికీ ఈ నాభి అందాలు మాత్రం అంతకుమించి అనేలా ఉన్నాయి అని ఆమె ఫాలోవర్స్ చాలా పాజిటివ్ గా స్పందిస్తున్నారు. ఏదేమైనా వేదిక మాత్రం గ్లామర్ పాత్రల్లో నటించడానికి ఆసక్తి చూపిస్తోంది. కానీ ఆమె అనుకున్నంత రేంజ్ లో మాత్రం అవకాశాలు రావడం లేదు. ఇక వేదిక ప్రస్తుతం తమిళ సినిమాలు మాత్రమే కాకుండా కన్నడ ఇండస్ట్రీలో కూడా మంచి అవకాశాలు అందుకునే ప్రయత్నం చేస్తుంది. ఇక తెలుగులో కూడా ఈ బ్యూటీకే రవితేజ సినిమాలో అవకాశం వచ్చే ఛాన్స్ ఉన్నట్లుగా కూడా కథనాలు వెలువడుతున్నాయి.